

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 43 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 11-02-2026 పేజీలు :12 వెల :03/-


టీ20 ప్రపంచ కప్ 2026: ధోనీ రికార్డ్ సమం చేసిన డికాక్




## గూగుల్ నిధుల సమీకరణ

### 100 ఏళ్ల కాల పరిమితితో బాండ్స్ జారీ

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు




గూగుల్ సంస్థ 1998లో ఏర్పాటైంది. ఇంటర్నెట్ విప్లవానికి నాంది పలికిన సంస్థల్లో ఒకటైన గూగుల్ ఈ ఏఐ యుగంలో కూడా దూసుకుపోతోంది. ఈ రంగంపై పట్టుకోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. ఇందుకోసం భారీస్థాయిలో నిధులను కూడా సమీకరిస్తోంది. ఈ దిశగా 100 ఏళ్ల కాలపరిమితి గల బాండ్స్‌ను సంస్థ తాజాగా జారీ చేసినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. బ్లూమ్‌బర్గ్ సంస్థ కథనం ప్రకారం, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫబెట్ డాలర్ సహా వివిధ కరెన్సీల్లో నిధులను సమీకరిస్తోంది. మొత్తం 20 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా 100 ఏళ్ల కాలపరిమితి గల బాండ్స్‌ను కూడా ఆల్ఫబెట్ జారీ చేసిందట. ఏఐపై పెట్టుబడుల కోసమే ఈ స్థాయిలో సంస్థ నిధులను సమీకరిస్తోందట. ఏఐ కోసం మొత్తం 185 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించేందుకు సంస్థ నిర్ణయించింది. ఏఐ సాంకేతికతపై సంస్థకు ఉన్న విశ్వాసానికి ఈ నిధుల సమీకరణ ఓ నిదర్శనమని మార్కెట్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## మచిలీపట్నానికి గ్రీన్‌సిగ్నల్ పడేనా ?

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్‌కాలం నాటి మచిలీపట్నం రైల్వేలైన్ కూడా తెర మీదకు తీసుకొచ్చింది. తీర ప్రాంత వెంబడి ఈ కొత్త రైల్వేలైన్ నిర్మాణం వల్ల జిల్లాలో మొగల్తూరు, కృష్ణా జిల్లాలో పెడన వంటి తీర ప్రాంతాల్లో రైలు కూత వినిపించనుంది.రాష్ట్ర విభజన తరువాత తీర ప్రాంతానికి మహర్దశ పట్టింది. బ్రిటిష్ కాలంలో ప్రతిపాదించిన 216 జాతీయ రహదారితో పాటు నరసాపురం కోటిపల్లి రైల్వేలైన్‌కు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వీటిలో 216 పూర్తికాగా కోటిపల్లి 60 శాతం పనులు పూర్తి చేసుకుంది. మచిలీపట్నం రైల్వే లైన్ తెరమీదకు తెచ్చారు.. మరి ఈ బడ్జెట్‌లో దీనిపై క్లియరెన్స్ వస్తుందా అని తీర ప్రాంత వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్‌కాలం నాటి మచిలీపట్నం రైల్వేలైన్ కూడా తెర మీదకు తీసుకొచ్చింది.రాష్ట్ర విభజన తరువాత తీర ప్రాంతానికి మహర్దశ పట్టింది. బ్రిటిష్ కాలంలో ప్రతిపాదించిన 216 జాతీయ రహదారితో పాటు నరసాపురం కోటిపల్లి రైల్వేలైన్‌కు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వీటిలో 216 పూర్తికాగా కోటిపల్లి 60 శాతం పనులు పూర్తి చేసుకుంది. మచిలీపట్నం రైల్వే లైన్ తెరమీదకు తెచ్చారు.. మరి ఈ బడ్జెట్‌లో దీనిపై క్లియరెన్స్ వస్తుందా అని తీర ప్రాంత వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్‌కాలం నాటి మచిలీపట్నం రైల్వేలైన్ కూడా తెర మీదకు తీసుకొచ్చింది.

## పార్లమెంట్‌లో ప్రతిపక్షాల తీరుచూసి దేశం సిగ్గుపడుతోంది –కంగనా రనౌత్

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు



ప్రతిపక్ష పార్టీలు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నాయని, పార్లమెంట్ లో జరుగుతున్న పరిణామాలను చూసి దేశం సిగ్గుపడుతోందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన ఆమె విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్ష పార్టీలు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నాయని, పార్లమెంట్ లో జరుగుతున్న పరిణామాలను చూసి దేశం సిగ్గుపడుతోందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన ఆమె విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.లోక్‌సభలో రాహుల్ గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణే ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను చట్టవిరుద్ధంగా ప్రస్తావించారని కంగనా ఆరోపించారు.

## ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసేందుకు అనుమతించిన సుప్రీంకోర్టు

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు



జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసేందుకు ఆయన పార్టీ న్యాయవాదిని పాకిస్థాన్ సుప్రీంకోర్టు మంగళవారం అనుమతించింది. ''జైలులో ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుత జీవన పరిస్థితులకు'' సంబంధించి నివేదికను సమర్పించాల్సిందిగా పేర్కొంది. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యహ్యా అఫ్రీది, జస్టిస్ షాహిద్ బిలాల్ హసన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ప్యానెల్.. పార్టీ న్యాయవాది సల్మాన్ సఫ్దార్‌ను ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసేందుకు అనుమతించింది. సఫ్దార్‌ను అమికస్ క్యూరీగా నియమించింది. ' కోర్టు స్నేహితుడిగా సల్మాన్ సఫ్దార్ ఉన్న ఖాన్‌ను కలవాలి'' అని అఫ్రీది పేర్కొన్నారు. పూర్తి విశ్వాసం కలిగి ఉందని అన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌తో మాట్లాడేందుకు పూర్తి అనుమతి ఇవ్వాలని, వ్రాతపూర్వక ప్రతిస్పందనను దాఖలు చేయగలడని పేర్కొన్నారు. సఫ్దార్‌ను జైలు వెలుపల వేచి ఉండేలా చేయకూడదని జైలు అధికారులను ఆదేశించారు. ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసేందుకు అనుమతించాలంటూ కోరిన న్యాయవాది లతీఫ్ కోసా పిటిషన్‌ను ప్యానెల్ తిరస్కరించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కి వాయిదా వేసింది.

## ఫిఎఫ్ విత్‌డ్రాకు ప్రత్యేక యాప్

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు




యుపిఐ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్‌లో ఫిఎఫ్ సొమ్ము డిపాజిట్ అయ్యేలా కొత్త యాప్ తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏప్రిల్‌లో ఇది అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఉన్న యాప్‌నకు అదనంగా ఇది పనిచేస్తుంది. యాప్ ద్వారా రిక్వెస్ట్ పెట్టుకుంటే 3రోజుల్లోనే గరిష్ఠంగా 5లక్షల వరకు డిపాజిట్ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం యూపీఐ ద్వారా ఫిఎఫ్ విత్‌డ్రా చేసుకునే ఫీచర్ లేదు.

## తుదిదశకు ఈఎస్ఐ ఆస్పత్రి

- ●నిర్మాణం 90 శాతం పూర్తి
- ●మెడికల్ కళాశాల కూడా మంజూరుచేస్తామన్న కేంద్ర కమిటీ



విశాఖపట్నం పల్లె వెలుగు-

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) షీలానగర్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణం చివరి దశకు చేరుకుంది. పదేళ్ల క్రితం అంటే 2016 ఏప్రిల్‌లో శంకుస్థాపన చేసుకున్న ఈ ఆస్పత్రి...ఇప్పుడు పూర్తి కావస్తోంది. ఇక్కడ మొదట మెడికల్ కళాశాలతో కూడిన ఆస్పత్రి ఏర్పాటు కోసం కేవలం 8.58 ఎకరాలు మాత్రమే ఇచ్చారు. దాంతో మెడికల్ కాలేజీని పక్కనపెట్టి కేవలం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రినే రూ.384.26 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. నిర్మాణ బాధ్యతలను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి అప్పగించారు. 2025 అక్టోబరు నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇంకా నడుస్తూనే ఉన్నాయి. 90 శాతం పూర్తయ్యాయి. ఇందులో 350 సాధారణ పడకలు, మరో 50 పడకలతో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మించారు. ఇటీవల పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర కమిటీ అనుబంధంగా మెడికల్ కాలేజీ నిర్మిస్తామని ప్రకటించింది. దీనికి అవసరమైన భూమిని కేటాయించాలని కోరింది. బీజేపీ నాయకులు కూడా విజయవాడలో కూటమి నేతలతో చర్చించి, షీలానగర్‌లోనే మరో ఐదు ఎకరాలు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం మల్కాపురంలో గల ఈఎస్ఐ ఆస్పత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందిస్తున్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 30 పడకలతో మరో ఆస్పత్రి నిర్మాణానికి ఈఎస్ఐ కార్పొరేషన్ అంగీకరించింది.

## వాట్సాప్ వెబ్‌లో కొత్త ఫీచర్ –వెబ్ నుంచే ఆడియో, వీడియో కాల్స్



ఫిబ్రవరి 10 పల్లె వెలుగు

ప్రముఖ మేసేజింగ్ యాప్ వాట్సాప్ తన వెబ్ వెర్షన్ లో కొత్త ఫీచర్ ను తీసుకొచ్చింది. కొత్తగా వాయిస్, వీడియో కాలింగ్ ఆప్షన్లను అందుబాటులోకి తెచ్చింది. దాంతో యూజర్లు ఎలాంటి అదనపు సాఫ్ట్‌వేర్ ఉపయోగించకుండానే నేరుగా వెబ్ నుంచే ఆడియో/ వీడియో కాల్స్ చేయవచ్చు. యూజర్ల వ్యక్తిగత చాట్ విండోలో కాల్ బటన్ కనిపిస్తుంది. ఈ ఫీచర్ ప్రస్తుతం కొద్దిమంది యూజర్లకు మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలుస్తున్నది.కాగా వీడియో కాల్స్ మాట్లాడాలంటే.. మొబైల్ యాప్ ఉండాలి. ల్యాప్‌టాప్/ పీసీలపై పనిచేసే వారైతే వాట్సాప్ విండోస్ లేదా మ్యాక్ వెర్షన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇప్పుడు వాట్సాప్ వెబ్‌లోనే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తున్నది. ఎవరికైనా కాల్ చేయాల్సి వస్తే ఎలాంటి యాప్ డౌన్‌లోడ్ అవసరం లేకుండా ఇకపై నేరుగా కాల్స్ చేయవచ్చు. పరిమిత సంఖ్యలో యూజర్లకు తీసుకొచ్చిన ఈ సదుపాయం త్వరలో అందరికీ రానుంది.

## పాకిస్థాన్ ప్రధానికి శ్రీలంక అధ్యక్షుడు ధన్యవాదాలు

ఫిబ్రవరి 10 పల్లె వెలుగు

టీ20 వరల్డ్ కప్ లో ఉత్కంఠకు తెరపడింది. ఇండియాతో ఆడేందుకు పాకిస్థాన్ సుముఖత వ్యక్తం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్ లో ఇండియాతో ఆడేందుకు పాక్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కు శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే ధన్యవాదాలు తెలిపారు. ఇండియాతో ఆడాలని పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషంగా ఉన్నామని చెప్పారు. తాము కోరుకున్నట్టుగానే కొలంబోలో ఇండియా శ్రీలంక మ్యాచ్ జరగబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.



పల్లె వెలుగు

బుధవారం 11-02-2026

## ముస్లిం మైనారిటీల హక్కుల సాధనకు కృషి

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



జిల్లావ్యాప్తంగా ముస్లిం మైనార్టీల హక్కుల సాధనకు కృషి చేస్తామని ఉమ్మడి జిల్లాల ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు షేక్ కరాటే మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 శాతం ఉన్నటువంటి ముస్లింలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత మోసపోవడం ముస్లింల వంతు అయిందన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలు ముస్లిం మైనారిటీల పట్ల చిత్తశుద్ధితో నెరవేర్చాలని కోరారు. అనంతరం ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలమూరు రఫీ పిలుపుమేరకు ముస్లిం హక్కుల పోరాట సమితి ఆళ్లగడ్డ అద్యక్షుడుగా దాదా హుస్సేన్ బాషను నియమించినట్లు తెలిపారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి, ఆలమూరు రఫీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ముస్లిం హక్కులు హామీలపై ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, నేతలు పలువురు పాల్గొన్నారు.

## గన్మేన్ జయరాం రెడ్డి వారి మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన శిల్పాచారిటీస్ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి

ద





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్సనల్ గన్మేన్ జయరాం రెడ్డి మాతృమూర్తి ఈరోజు ఉదయం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి శిల్పా చారిటీస్ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్. ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బిఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కలెక్టరేట్ ఏవో సుభాకర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, ఆర్సేటి డైరెక్టర్ అరుణ కుమారి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి రుణాలు పంపిణీ-చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని శిల్పా సేవ సమితి నందు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు (ఉదయం 10:30 గంటలకు నంద్యాల నియోజకవర్గంలోని 140 మంది మహిళలకు దాదాపు 23 లక్షల రూపాయల రుణాలను పంపిణీ చేయడం ద్వారా, మహిళలకు ఒకేసారి ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గెలుపు ఓటములకు సమానంగా మహిళలకు రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా మహిళాలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, ఆర్థికంగా స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు . ఈ విధంగా ఎక్కువ వడ్డీ భారం లేకుండా రుణాలను అందించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళా సాధికారతకు బలమైన మద్దతు లభించినట్లు అవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నంద్యాల నియోజకవర్గంలోని మహిళలకు కొత్త ఉత్సాహం లభించి, ఆర్థిక ప్రగతి వైపు పయనించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణమ్మ, బ్యాంక్ మేనేజర్ హరి లీల, సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, సహదేవుడు, బ్యాంక్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## నడకదారిలో శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి









**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల పాదయాత్ర







**పల్లె వెలుగు శ్రీశైలం**

నంద్యాల జిల్లా శ్రీశైలం అడవులు శివనామ స్మరణతో మారు మ్రోగుతున్నాయి శివస్వాములు సాధారణ భక్తుల అడుగులన్ని శ్రీశైలం కొండలవైపు పరుగెడుతున్నాయి తండోపతండాలుగా మహాశివరాత్రి పర్వదినానికి తరలి వెళ్లాలని భక్తులు భక్తి శ్రద్ధలతో ఎండను సైతం లెక్క చేయకుండా వృద్దులు చిన్నపిల్లల సైతం పాదయాత్రతొ శివయ్య సన్నిధికి చేరుకుంటున్నారు అడుగులన్ని శ్రీశైలం వైపే నల్లమల అడవులు శివనామ స్మరణతో మారుమ్రోగుతున్నాయి ఎండను సైతం లెక్కచేయకుండా కొండలు కోనాలు దాటుతూ భక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు వెంకటాపురం నుంచి నల్లమల అడవులలో పాదయాత్రతొ ఆకలి దప్పికను సైతం లెక్క చేయకుండా వందల కిలోమీటర్లు నడక మార్గంలో అక్కడక్కడ చెట్ల వద్ద చేదతీరుతూ మెట్ల మార్గంలో శ్రీశైలం సమీపంలోని కైలాస ద్వారం వద్దకు చేరుకుని శివలింగానికి తల తాకించి కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన శివయ్యకు మొక్కలు తీర్చుకుంటున్నారు. శ్రీశైం మల్లన్న భక్తులు కిలోమీటర్ల మేర కొండా కోనలు దాటుకుంటూ శ్రీశైలం సమీపంలోని కైలాసద్వారం వద్ద సేదతీరుతూ పాదయాత్ర కష్టాలన్ని శ్రీశైల మల్లన్నపై ఉంచి చేదతీరుతున్నారు పాదయాత్రతో వచ్చే భక్తులకు దేవస్థానంతోపాటు జిల్లా అధికారులు కైలాసద్వారం,హటకేశ్వరం వద్ద వసతులు ఏర్పాట్లు చేశారు దట్టమైన అటవీప్రాంతంలో నడక సాగించి బారీ సెడ్లలో కొంతసేపు భక్తులు సేదతీరుతూ శివయ్యకు మొక్కులు తీర్చుకుంటున్నారు పాదయాత్ర చేసి అలసట చెందిన భక్తులకు దేవస్థానం వైద్యం కోసం అటవీప్రాంతంలో సుమారు 10 చోట్ల వైద్యశిబిరాలు అలానే స్వచ్చంద సేవకులు కాళ్ల నొప్పులకు ఒల్లు నొప్పులకు కాళ్లు బొబ్బలకు మెడిసిన్ టాబ్లెట్లు ఆయిట్ మెంట్లు ఇచ్చి భక్తుల సేవలొ తరిస్తున్నారు పాదయాత్ర చేసి అలసిపోయి వచ్చిన భక్తులకు దేవస్థానం అధికారులు స్వచ్చంద సేవా కర్తలు భక్తుల కోసం ఉచ్చిత బోజనాలు ఏర్పాటు చేశారు ఆకలితో వచ్చిన భక్తులకు బోజనాలు ఏర్పాటు చేయడంతో మల్లన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు కాలి బాటలో వచ్చే భక్తుల కోసం శ్రీశైల దేవస్దానం అధికారులు మార్గమధ్యంలో మంచినీటి ట్యాంక్ లు కైలాసద్వారం వద్ద ఏర్పాటు చేశారు భక్తుల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి ట్యాంకర్లు నిరంతరం 10 ట్యాంకర్స్ తో నిటి సరఫర చేస్తున్నారు. శ్రీశైల మల్లన్న భక్తుల పాదయాత్ర నంద్యాల జిల్లా ఆత్మకూరు నుండి రోడ్డు మార్గం ద్వారా వెంకటాపురానికి చేరుకొని అక్కడినుండి అటవీ మార్గం ద్వారా కోసాయికట్ట వీరాంజనేయ స్వామి గుడి నాగులుటి వీరభద్ర స్వామి ఆలయం దామర్లకుంట పెద్ద చెరువు మఠం బావి ధూమును కొలను కైలాస ద్వారం మీదుగా సుమారు 40 కిలోమీటర్లు నల్లమల్ల అడవులను దాటుకుంటూ శ్రీశైలాన్ని పాదయాత్ర భక్తులు చేరుకుంటారు అయితే పాదయాత్ర భక్తులకు నాగులుటి వద్ద ఆహారము దామర్లకుంట,పెద్ద చెరువు వద్ద నీటి వసతి,ఆహార వసతి తిరిగి మఠంభావిది,భీమునికొలను,కైలాసద్వారం వద్ద నీటి వసతి అధికారులు ఏర్పాట్లు చేశారు శ్రీశైల మల్లయ్య శంభో శంకర అంటూ శివనామ స్మరణతో కైలాసద్వారం నుంచి శ్రీశైలానికి లక్షల సంఖ్యలో శివ భక్తులు సాధారణ భక్తులు తండోపతండాలుగా రోడ్లపై పాదయాత్ర చేస్తూ శ్రీశైలం చేరుకుని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని







దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు మహాశివరాత్రి ఘడియలు దగ్గర పడడంతో లక్షలాదిగా భక్తులు శ్రీశైలం చేరుకుని స్వామిఅమ్మవార్ల బ్రహ్మోత్సవాలలో పాల్గొని దర్శనం చేసుకుని కర్పూర నీరాజనాలర్పిస్తున్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన యువ నాయకులు శ్రీకాంత్ చౌదరి

**ఆదోని (పల్లె వెలుగు):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆదోని తెలుగుదేశం యువ నాయకులు శ్రీకాంత్ చౌదరి కలిశారు. మొన్న ఎమ్మిగనూరులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను శ్రీకాంత్ చౌదరి ప్రత్యేకంగా కలిసి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలన్నీ కూడా చంద్రబాబు నాయుడు కు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్నీ కూడా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. శ్రీకాంత్ చౌదరి చేస్తున్న పార్టీ సేవలకు చంద్రబాబు నాయుడు ఆయన్ను ప్రశంసించారు. రాబోయే కాలంలో కూడా పార్టీ కోసం ఇలాగే కృషి చేయాలని శ్రీకాంత్ కు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన







**-శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**
**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**పల్లె వెలుగు శ్రీశైలం**
శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (ఐఖీవీఐలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం మోడల్ పరీక్ష







**-ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష పత్రాలు విడుదల.**
**-ఎక్సైజ్ సీఐ సైదుల చేతుల మీదుగా కృష్ణ పత్రాలు విడుదల.**

**ఆదోని (పల్లె వెలుగు):**
పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం మోడల్ పరీక్ష ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్ష ప్రశ్నపత్రాలను ఎక్సైజ్ సీఐ సైదులు చేదన మీదుగా విడుదల చేశారు సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తూనే పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించడం చాలా మంచి కార్యక్రమని, ఇలాంటి ప్రతిభ పరీక్ష వల్ల విద్యార్థుల ఉన్నటువంటి భయం ఆందోళనలు లేకుండా పోవడం వారి ప్రతిభను వారు పరీక్షించుకునెందుకు చాలా ఉపయోగమని, విద్యార్థులంతా కూడా ఇలాంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులను అభినందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలంటే ఆందోళన పడకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రతి సంవత్సరం ఎస్ ఎఫ్ ఐ ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహిస్తుందని ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థులకు చాలా ఉపయోగించుకోవాలని రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్ కార్యదర్శి శశిధర్ నాయకులు ఉదయ్ యశ్వంత్, జగన్ పాల్గొన్నారు.

# ఆదోని మున్సిపల్ కమిషనర్ గా నయుం బాధ్యతల స్వీకరణ

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని మున్సిపల్ కమిషనర్ గా మొహమ్మద్ నయీం సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆదోని మున్సిపాలిటీపై ఆదిపత్యం కోసం కూటమి ప్రభుత్వంలోని రెండు వర్గాలు మున్సిపల్ కౌన్సిల్ లోని వైకాపా లోని మరో రెండు వర్గాలు తీవ్రంగా పోటీపడుతున్నాయి. దీనికోసం ఇక్కడ ఉన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ ను బదిలీ చేయించాలని ఒక వర్గం ఇక్కడే ఉంచాలని మరో వర్గం విశ్వ ప్రయత్నాలు చేశారు. ఈ విషయాన్ని కూటమి ఆధిపత్య పోరుతో కమిషనర్ పై బదిలీ వైకాపా కౌన్సిలర్లకు కలిసి వచ్చిన అవకాశం గత ఐదు నెలలుగా కౌన్సిల్ వర్సెస్ కమిషనర్ కమిషనర్ బదిలీ నిలిపివేతకు ఫలించని చైర్ పర్సన్ ప్రయత్నాలా 52 మంది కార్మికుల నియామకానికి లైన్ క్లియర్ నా వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే.గత నాలుగు నెలలుగా జరుగుతున్న ఈ వర్గ పోరు ఎట్టకేలకు సోమవారం మున్సిపల్ కమిషనర్ గా గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ గా కొనసాగిన మొహమ్మద్ నయీం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఉన్న కమిషనర్ కృష్ణను సి ఆర్ డి ఏ కు బదిలీ చేస్తూ ఉత్తరం జారీ చేసింది అయితే ఈ ఉత్తర్వులను ఆపడానికే మరో వర్గం తీవ్రంగా చేసిన కృషి ఫలించలేదు. కమిషనర్ కృష్ణ సెలవు వెళ్లారు. అయినా కూడా సోమవారం ఇక్కడ బదిలీపై వచ్చిన కమీషనర్ మొహమ్మద్ నయీం బాధ్యతలు చేపట్టారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా.. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నయీం స్పష్టం చేశారు.



# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే కోట్ల అండ: మానవత్వం చాటుకున్న డోన్ శాసనసభ్యుడు

**పల్లెవెలుగు -ప్యాపిలి**
అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న క్రమంలో డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో ఉన్న ఒక పూజారిని కాపాడి, ఆపన్న హస్తం అందించారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విజయవాడకు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో తమ్మ రాజు పల్లె సమీపంలో ఒక రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఆయన గమనించారు. సిమెంట్ నగర్‌కు చెందిన ఓ పూజారి ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉండటం చూసిన ఎమ్మెల్యే, వెంటనే తన వాహనాన్ని నిలిపివేశారు. సమయం వృథా చేయకుండా బాధితుడి పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. బాధితుడిని స్వయంగా అంబులెన్స్‌లోకి ఎక్కించి, సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే బాధితుడికి తక్షణమే అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు.చికిత్సలో ఎటువంటి జాప్యం జరగకుండా అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. బాధితుడు పూర్తిగా కోలుకునే వరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యులను కోరారు.అత్యవసరమైన అసెంబ్లీ పనుల నిమిత్తం వెళ్తున్నప్పటికీ, ఒక ప్రాణాన్ని కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా భావించిన ఎమ్మెల్యే తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. "ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవి మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా" అని ఆయన నిరూపించారని స్థానిక ప్రజలు మరియు అభిమానులు కొనియాడారు. సహాయక చర్యల్లో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల.




# ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాప్ ఏర్పాటుకు రాంకో సిమెంట్స్ రూ.3 లక్షల విరాళం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో త్వరలో ప్రారంభించనున్న ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాప్ ఏర్పాటు కోసం కొలిమిగుండ్లలోని రాంకో సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం రూ.3 లక్షల విరాళాన్ని అందజేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచన మేరకు ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకు అతి తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తుండగా, అందులో భాగంగా నంద్యాలలో ఈ మెడికల్ షాప్‌ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్స్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే. శోభన్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ ఏవో శుభకర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన తాగునీటి బావి

**దొర్నిపాడు ఫిబ్రవరి 10 పల్లె వెలుగు న్యూస్**
మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో అతి పురాతన మంచినీటి మఠం బావి ప్రహరీ గోడ లేక ప్రమాదకరంగా మారింది, బావి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరుకోవడంతో కుక్కలుబావిలో పడ్డ సందర్భాలు కలవు,బావి లోపల భాగాన చుట్టూ ఉన్న ఒడ్డున కుక్క పడడంతో ప్రాణం దక్కించుకుంది, చుట్టుపక్కల ఉన్నవారు గ్రహించి బావిలో పడ్డ కుక్క నుబయటకు తీశారు, రక్షణ గోడతోపాటు బావి పై భాగం గ్రిల్ ఏర్పాటు చేయకుంటే కుక్కలే కాకుండా చిన్న పిల్లలు బావిలో పడే ప్రమాదం ఉంది, వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా ఉండాలంటే రక్షణ గోడ అదేవిధంగా బావి పైన గ్రిల్ను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు, ప్రస్తుతం ఆ బావినీరును ప్రజలు తాగునీటికి నిత్యవసరాలకు వాడుకుంటున్నారు, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# నా గురించి పట్టించుకోరా!

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10:**
ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చిందంటే కుటుంబ సభ్యులకు చెప్పుకుంటారు. లేదా? స్నేహితులతో చెప్పుకుంటారు. మరి సమస్య జటిలంగా ఉంటే ఏ గుడికో వెళ్లి దేవునితో మొరపెట్టుకుంటారు. కానీ.. ఇక్కడ దేవుడికే కష్టం వచ్చింది. ఎవరికి చెప్పుకోవాలో తెలియక భక్తులకే మొరపెట్టు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నా గురించి కాస్త పట్టించుకోరు అంటూ ఆ శివయ్యే అర్థిస్తున్నాడు. ఇక వివరాల్లోకి వెళ్దామా! ఎప్పుడో 1800 వందల సంవత్సర కాలంలో బండి ఆత్మకూరులోని చౌడేశ్వరి ఆలయం సమీపంలో నా పేరట శివాలయం నిర్మించారు. భక్తులకు ఆరాధకునిగా ఈ శివాలయం నా పేరిట నిర్మించారు. లింగ రూపంలో ఉన్న నన్ను నా భక్తులు పూజిస్తూ ఉన్నారు. నేను ఇక్కడ ఉండి చాలా సంవత్సరాలు గడిచింది కదా! అందుకే నా నివాసం కూడా శిథిలం అయిపోయింది. ఎవరు పట్టించుకునే నాధుడే లేదు. చాలామంది భక్తులు నన్ను ఉద్ధరించాలని మదిలోనే తలచుకుంటున్నారు కానీ, నా ఆలనా పాలనా గురించి పట్టించుకోవడం లేదు. అంధకారంలో ఉన్నాను కదా! దోమలతో కూడా సహవాసం చేస్తున్నాను. నా భక్తులు దారిలో నుండి నాకు దండం పెట్టి వెళ్లిపోతున్నారు.నా నివాసం శిధిలం కావడంతో నేను వానకు తడుస్తున్నాను. కొందరు భక్తులు మాత్రం నా గుడి పరిస్థితి చూసి తాత్కాలికంగా నేను తడవకుండా నా గుడి మరమ్మత్తులు చేయించారు. అంధకారంలోనూ మగ్గుతున్నాను. ప్రతి ఏటా



శివరాత్రి నాటికంటే ముందు కొందరు భక్తులు శివదీక్ష తీసుకొని నా పట్ల ప్రేమ కనపరుస్తున్నారు. తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను ఏర్పాటు చేసి నేను భక్తులకు కనపడేటట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యోదయాన్ని కంటే ముందు సూర్యాస్తమయం తర్వాత నాకు అభిషేకాలు అర్చనలతో పాటు ధూప దీప నైవేద్యాలతో నాకు పూజలు జరిపిస్తున్నారు. 41 రోజులపాటు శివ దీక్షలో ఉన్న నా భక్తులు నన్ను నిత్యం పూజిస్తూ నైవేద్యాలు సమర్పిస్తుంటే, నాకెంతో సంబరంగా ఉంది. శివరాత్రి జాగారం కంటే ముందు గ్రామంలో నా ముందు నందికోలతో నా భక్తులు నాట్యం చేస్తూ ఉంటే, నేనే వచ్చి నాట్యం చేయాలన్నంత కుతూహలం కలుగుతూ ఉంటుంది. ఈ సంబరాలు,అభిషేకాలు, నైవేద్యాలు ఎంతోకాలం ఉండడం లేదు. శివరాత్రికి తప్ప తర్వాత నేను ఎవరికీ గుర్తు రావడం లేదు. చాలా సంవత్సరాల తర్వాత ఈ శివయ్య మీద ఓ భక్తుడికి దయ కలిగింది. ఆ భక్తుడి పేరు కూడా నా పేరే శివ. నా స్థితిని నా దుస్థితిని



గుర్తించి నన్ను పునరుద్ధరించాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ పని ఒక్కడితోనే సాధ్యమయ్యేది కాదు కదా! నా దుస్థితిని గురించి శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి సమాచారం అందించారు. ఆయన కూడా నా భక్తుడే. ప్రతి యేటా నా పేరట శివదీక్ష తీసుకుంటారు. నాకు అర్చనలు, అభిషేకాలు చేస్తూ ఉంటారని కూడా తెలుసు. నా గురించి ఆలోచిస్తున్నారని కూడా నాకు తెలుసు. నా భక్తుడు శివ రాజశేఖర్ రెడ్డి కి అందించిన సమాచారం మేరకు బుధ వారం భక్తులందరూ తన వద్దకు వస్తే నా దుస్థితి గురించి చర్చిద్దాం మంచి నిర్ణయం తీసుకుందామని చెప్పారని విన్నాను. దీన్నిబట్టి చూస్తే భవిష్యత్తులో నాకు కూడా మంచి రోజులు వస్తున్నాయని అనిపిస్తూ ఉంది. నా పట్ల కనికరించి, నా ఇల్లు, అదే.. నా గుడి బాగు చేయిస్తే మీకు అనునిత్యం దర్శనమిస్తూ మీ బాగోగుల గురించి ఆలోచిస్తాను. చూద్దాం మరి! నా గురించి ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూస్తాను.

## రాష్ట్రంలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు

**-గౌరవ వేతనం చెల్లింపుల కోసం రూ. 5.91 కోట్లు మంజూరు**
**-న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**అమరావతి (పల్లె వెలుగు ):**
ఫిబ్రవరి 10:రాష్ట్రవ్యాప్తంగా న్యాయశాఖలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పారా లీగల్ పోస్టులు మంజూరు విషయాన్ని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీస్ సర్కిల్ కి ఒక పారా లీగల్ వాలంటీర్ పోస్టు ప్రకారం, మొత్తం 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. పిల్లల మిస్సింగ్ కేసులు, వారిపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసులలో పోలీసులకు, న్యాయసేవా సంస్థలకు సహాయకులుగా పారా లీగల్ పోస్టులలో వాలంటీర్ లుగా ఉన్నవారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. వీరికి రోజుకు రూ.750 రూపాయల ప్రకారం గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో గౌరవ వేతనం చెల్లించడానికి రూ.5.91 కోట్లు మొత్తాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.



## ఉన్నత విలువలతో విజయం వైపు ప్రయాణం



**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 10):-**
బేతంచెర్ల పట్టణంలోనిశ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల యందు పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ జు. ా. మారుతీ కృష్ణన్ శర్మ, కార్యదర్శి ా. మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత విలువలతో విజయం వైపు పయనం అనే కార్యక్రమం లో బేతంచెర్ల ఆర్య వైశ్య మండలఅధ్యక్షులు కె. జనార్ధన్, వాసవి క్లబ్ అధ్యక్షులు రమణ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసారు. విద్యార్థులు మంచి సంస్కారం, విలువలు, క్రమశిక్షణ,, అంకిత భావం తో చదివి విజయ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల వికాసానికి, సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలియచేసారు. విద్యార్థుల పక్షాన అంకిత భావం తో శ్రమిస్తున్న కార్యదర్శి మద్దిలేటి స్వామి మరియు ప్రెసిడెంట్ మారుతీ కృష్ణన్ శర్మ చేస్తున్న సేవా కార్యక్రమాలను రమణ ప్రశం సించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జగన్, సెక్రటరీ మధు సురేంద్ర బాబు మరియు పాఠశాల ప్రధానాచార్యులు జు. ా. తిరుమలేష్ గౌడ్ పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన బుగ్గన అర్జున్ రెడ్డి



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 10):--**

మంగళవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని బైటిపేట కాలనీకి చెందిన సయ్యద్ మహమ్మద్ గౌస్ కుమారుడు సయ్యద్ చాంద్ భాష & చెష్మి వీరి వివాహ రిసెప్షన్ బేతంచెర్ల పట్టణంలోని ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జరిగినది. ఈ వివాహ రిసెప్షన్ కీ హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి మరియు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జ౦ చలం రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, వైసిపి నాయకులు అల్తాఫ్ హుస్సేన్, రమణారెడ్డి, సురేంద్ర నాయుడు, తదితరులు వివాహానికి రిసెప్షన్ హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారూ

## ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**-119 సంవత్సరాల వయసు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు తప్పనిసరి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
పిల్లల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, నీరసం, ఆందోళన, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలకు కడుపులో నులిపురుగులు చేరడమే ప్రధాన కారణమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫిబ్రవరి 17వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 17న నిర్వహించనున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వస్థా కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె)లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 119 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులకు



ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు మింగించబడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, డిగ్రీ కళాశాలలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు, చదువుకు దూరంగా ఉన్న 619 సంవత్సరాల వయసు పిల్లలకు కూడా ఈ మాత్రలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రామాల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన 15 సంవత్సరాల చిన్నారులకు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తరువాత మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత మాట్లాడుతూ, మాత్రలను చప్పరించి నమిలి మింగే విధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. జిల్లాలో మొత్తం 119 సంవత్సరాల వయసు గల 4,38,475 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. ఫిబ్రవరి 17న




పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని అన్ని విద్యా సంస్థలను స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సందర్శించి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో సమన్వయంతో మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు మింగించడంతో పాటు, నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత, మాత్రల ఉపయోగాలు, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శారదా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి పామన్న, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి, ఐసీడీఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరీ, జిల్లా ఇంటర్మీడియట్ మరియు వృత్తి విద్యాధికారి శంకర నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఉసేనయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురప్ప, డిప్యూటీ హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, వీరన్నతో పాటు ఇతర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కత్తెర పురుగు నివారణకు కిసాన్ డ్రోన్లు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10:**
మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు కిసాన్ డ్రోన్లను వినియోగించడం ద్వారా ఉధృతిని తగ్గించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో రబీలో సాగుచేసిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. కత్తెర పురుగు ఉధృతిని పురుగు కలిగించే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు విత్తిన దశ నుండి పంట పోత వరకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.మొక్కజొన్న పంటను కత్తెర పురుగు బారి నుండి సంరక్షించుకోవాలని మొక్కజొన్నను రబీలో ఆలస్యంగా విత్తుకునే పంటలో పురుగు ఉధృతి చాలా తక్కువగా ఉంటుంది గనుక కంచే పంటగా లేదా అంతర పంటగా నైపయర్ గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుందని అన్నారు. విత్తనం విత్తిన వారం రోజుల కు ఎకరా పొలంలో 8 -10 లింగాకర్షణ బుట్టలు అమర్చి ఉధృతిని గమనించి వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేస్తే తొలిదశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చునని అన్నారు. ప్రతి రెండు మూడు రోజులకు పొలాన్ని పరీక్షించి గుడ్లు, లద్దె పురుగుల సమూహాలను ఏరి నాశనం చేయాలని ఆయన తెలిపారు విత్తి న ఏడు ఎనిమిది రోజులకు ట్రైకో



గ్రామ జదనికలను, ట్రైకో కార్డుల ద్వారా పొలంలో వదలాలని అన్నారు.దీని టెలినమస్ వంటి గుడ్డు పరాశ జీవులను కూడా పొలంలో వదలవచ్చునని అన్నారు. సహజ మిత్రులైన సాక్షినిబ్లడ్ బీటిల్స్ ద్వారా ఉధృతిని తగ్గించవచ్చునని అన్నారు. మూడవ దశ లద్యపురుగుల ఆకర్షించడానికి విష ఎర్రలను సాయంత్రం వేళలో పొలంలో అక్కడక్కడ ఉంచాలని అన్నారు. విషపు యెర తయారీకి పది కిలోల తవుడుకు రెండు కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియపెట్టి ఉదయం, 500 మిల్లి మీటర్ల మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రాముల తయోడికార్బ్, మందులు కలిపి పొలంలో ఉంచాలని అన్నారు. మందులు పిచికారి చేసేటప్పుడు మొక్కజొన్న మొవ్వ సుడులు బాగా తడిచేలా పిచ్చికారి చేయాలని అన్నారు. పురుగుల మందులు పిచికారి కొరకు ఫార్మర్ యాప్ ద్వారా కిసాన్డ్రోలర్ బుక్ చేసుకుని తక్కువ ఖర్చుతో పిచికారి చేసుకోవాలని రైతులను కోరారు మరింత సూచనలు సలహాల కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని పేద వ్యవసాయ అధికారిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు ఏఈఓ సాయి, హిమబిందు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆకతాయి ల నుండి విద్యార్థిలను రక్షించండి

**పుత్తడి బొమ్మలకు పహారా ఏదీ.?**
**ప్రేమ పేరిట వేధింపులు.. నంద్యాల విద్యార్థినుల విలవిల.**
**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)**




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల పట్టణంలో కొంతమంది ఆకతాయిలు కాలేజీలు హైస్కూల్లు వద్ద మోటార్ సైకిల్ తో నిలబడి అమ్మాయిలను విద్యార్థినిలను అనేక రకాలుగా వేధిస్తూ క్షనీ కానందం పొందుతున్నారని తల్లిదండ్రులకు చెప్తే తమ చదువులకు ఇబ్బంది కలుగుతుందని మానసికంగా ఆవేదన చెందుతున్నారని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆకతాయిల నుండి వారిని రక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, జిల్లా నాయకురాలు ఎస్ సుశీలమ్మ, ఎస్ మున్ని, పద్మ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో విద్యాసంస్థల ప్రాంగణాలు ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయని అక్షరాయుధాలు పట్టాల్సిన యువత, ప్రేమ పేరుతో వికృత చేష్టలకు దిగుతూ విద్యార్థినుల పాలిట శాపంగా మారుతున్నారని ఆవేదనతో అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు మరియు మహిళా కళాశాలల పరిసరాల్లో బైక్‌లపై చక్కర్లు కొడుతూ అబ్బాయిలు రభస సృష్టిస్తున్నారని, ముఖ్యంగా విద్యాసంస్థలు ప్రారంభమయ్యే సమయాల్లో మరియు సాయంత్రం వేళల్లో గుంపులు గుంపులుగా చేరి విద్యార్థినులను వెంబడించడం, అసభ్యకరంగా మాట్లాడటం నిత్యకృత్యమైందని కేవలం విద్యాసంస్థలే కాకుండా, పట్టణంలోని లేడీస్ హాస్టళ్లు, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు మరియు కోచింగ్ సెంటర్ల వద్ద కూడా ఆకతాయిల ఆగడాలు మితిమీరిపోతున్నాయని అన్నారు . ఉదయం, సాయంత్రం వేళల్లో కోచింగ్ సెంటర్ల ముందు నిలబడి వచ్చే పోయే యువతులను వేధించడం, హాస్టళ్ల వద్ద తిష్టవేసి వెకిలి చేష్టలకు దిగడం మహిళల భద్రతను ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ వేధింపులు భరించలేక విద్యార్థినులు, ఉద్యోగినులు మానసిక క్షోభకు గురవుతున్నారని, స్కూల్ లేదా ఆఫీసు వాకిలి దాటినప్పటి నుండి క్షేమంగా నివాసాలకు చేరుకునే వరకు ప్రతి అడుగులోనూ అభద్రతా భావం వెంటాడుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలేజీలు, హాస్టళ్ల ముందు యువకులు బైక్‌లతో ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ, సైలెన్సర్లు మార్చిన వాహనాలతో అతివేగంగా దూసుకుపోతూ భయాందోళనలకు గురిచేస్తున్నారు. చాలామంది విద్యార్థినులు బయటికి చెబితే ఇంట్లో చదువు మాన్పిస్తారేమో అన్న భయంతో, లేదా పరువు పోతుందన్న ఆందోళనతో ఈ వేధింపులను మౌనంగా భరిస్తున్నారని ఈ మౌనాన్నే ఆకతాయిలు అలుసుగా తీసుకుని మరింత రెచ్చిపోతున్నారు. పట్టణంలో 'షీ టీమ్స్' తనిఖీలు ఉన్నప్పటికీ, అవి కేవలం ప్రధాన జంక్షన్లకే పరిమితం కాకుండా మారుమూల వీధుల్లో ఉన్న హాస్టళ్లు, కోచింగ్ సెంటర్ల వద్దకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. మఫ్టీలో పోలీసులు తిరుగుతూ ఇలాంటి ఆకతాయిలను పట్టుకొని కఠినమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. నంద్యాల పట్టణం విద్యా కేంద్రంగా పేరుగాంచుతున్న తరుణంలో, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు మహిళల పురోగతికి ఆటంకంగా మారుతున్నాయి. తక్షణమే జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించి, హాస్టళ్లు మరియు విద్యాసంస్థల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని పై నాయకురాలు జిల్లా పట్టణ పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని తెలిపారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10:**
మహాశివరాత్రి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి అధికారులు సహకరించాలని రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అయిన పద్మావతమ్మకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తాసిల్దార్ తో పాటు ఎస్ఐ జగన్మోహన్ ఓంకారం దేవస్థానం చైర్మన్, అల్లె చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ కు వినతి పత్రాలు అందజేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు,ఎర్రగుంట్ల, సింగవరం,సంత జూటూరు గ్రామాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు, గ్రామీణ వైద్యులు షరీఫ్, భాస్కర్ జనార్ధన్, భరత్, నర్సింహులు, శ్రీనివాసులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వైద్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# భక్తులు సంయమనం పాటిస్తూ దర్శనం చేసుకోవాలని

# భక్తులకు విజ్ఞప్తి







**శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజీ మరియు జిల్లా ఎస్పీ**
**ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు భక్తులు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలి**

**పల్లె వెలుగు శ్రీశైలం**
జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం కొరకై దేశం నలుమూలల నుండి భక్తులు విచ్చేయుచున్న సందర్భంగా శ్రీశైల క్షేత్రం భక్తులతో రద్దీగా ఉండడం జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శ్రీశైల క్షేత్రం నందు బందోబస్తు ఏర్పాట్లను కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ తో పాటు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా గుడి పరిసర ప్రాంతాలు, గుడి బయట ఏర్పాటుచేసిన క్యూలైన్లు మొదలుకొని స్వామి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమించే మార్గం వరకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను మరియు శివ స్వాములు వేచి ఉండే చంద్రావతి కళ్యాణమండపం మరియు ప్రత్యేకంగా వారికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలలో స్వయంగా పర్యటించడంతోపాటు జజ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని వారి భక్తుల భద్రత ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. అనంతరం భద్రత దృశ్య ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని గుడి ప్రవేశ మరియు నిష్క్రమణ ప్రాంతాలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసుకోవాలని, విధినిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని,ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు పోలీసు వారి సూచనలు పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుకిరువైపులా వాహనాలను నిలుపు రాదని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## పెద్ద సుంకయ్య ను పరామర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి


**అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి**



**పల్లె వెలుగు-ప్యాపిలి**
మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి మంగళవారం ప్యాపిలి మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. ప్యాపిలి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న శివ, పెద్ద సుంకయ్య,బోరెడ్డి క్రిష్ణ రెడ్డి ను ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అక్కడి నుండి చంద్రపల్లి మరియు మాధవరం గ్రామాలకు వెళ్లి, అక్కడ పలు కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, పోదొడ్డి కృష్ణమూర్తి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, బొర్రా మల్లిఖార్జున రెడ్డి,కమతం భాస్కర్ రెడ్డి, మస్తాన్ ఖాన్,కొండయ్య, సోమశేఖర్, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పాండు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి

***-రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు***
***-ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అనుమతి***
***-సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్***



**అమరావతి (పల్లె వెలుగు):**
ఫిబ్రవరి 10.రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

## -ఎస్సై జయప్ప





**రుద్రవరం.పల్లె వెలుగు:**
రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రుద్రవరం ఎస్సై జయప్ప పేర్కొన్నారు. మంగళవారం రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ సేవాదళ్ సహకారం తో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్సై జయప్ప రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని వారు కోరారు. అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 30 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు ప్రవీణ్ కు అందేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, మస్తాన్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోముల నాగార్జున, రామతీర్థం గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 'బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి'

**అర్వపల్లి, ఫిబ్రవరి 10 (పల్లె వెలుగు)**
ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా తెరిచి బ్యాంకులు అందించే సేవలను వినియోగించుకోవాలని అర్వపల్లి మండల రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామంలో.. ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా తెరిచి బ్యాంకులు అందించే సేవలను వినియోగించుకోవాలని అర్వపల్లి మండల రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

## దంపతులను ఏమార్చి పుస్తెలతాడు అపహరణ

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 09(పల్లె వెలుగు)**
దంపతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఓ వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి నాలుగు తులాల పుస్తెలతాడును అపహరించిన ఘటన భూదాన్ పోచంపల్లిలో సోమవారం జరిగింది. సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఓ వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి నాలుగు తులాల పుస్తెలతాడును అపహరించిన ఘటన భూదాన్ పోచంపల్లిలో సోమవారం జరిగింది. బాధితుల వివరాలు ప్రకారం.. పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన వంగూరి ప్రణీత, రాజు దంపతులు. బైక్ పై వచ్చిన ఓ వ్యక్తి డాక్టర్ అని చెప్పి 40 రోజులు మందు వాడితే సంతాన కలుగుతుందని నమ్మబలికాడు.

## పాలకొలను ఈశ్వర్ రెడ్డి మృతి కుటుంబాన్ని పరామర్శించిన నల్లేరు విశ్వనాథ రెడ్డి



**కాశినాయన ఫిబ్రవరి 10( పల్లె వెలుగు)**
బద్వేల్ నియోజకవర్గం శ్రీ అవధూత కాశినాయన మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన పాలకొలను ఈశ్వర్ రెడ్డి అనారోగ్య కారణాలతో నిన్న రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి మృతుడి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంక మీనాక్షి నాయుడు పిలుపు మేరకు, రేపు ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున మీ గ్రామ వార్డు సంబంధించిన చెక్కులు ఉంటే నాయకులు పిలుసుకో రావలసిందిగా కోరడమైనది సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం.రేపు(బుధవారం)ఉదయం 9:30 గంటలకు ఉమాపతి నాయుడు ఆఫీసు కార్యక్రమం జరుగును.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, టౌన్, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు మరియు ఇతర ముఖ్య నాయకులందరూ తప్పక హాజరుకావలసిందిగా కోరుచున్నాము.




## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్-ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా బడ్జెట్ పై ధన్యవాద తీర్మానంలో ఆయన మాట్లాడారు... 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముందు చూపుతో మరియు ఆర్థిక క్రమశిక్షణ తో కూడిన కేంద్ర బడ్జెట్ ను సమర్పించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.. ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ప్రధాన మంత్రి దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు..బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని, బడ్జెట్ లో మేకిన్ ఇండియా కు పెద్ద పీఠ వేశారన్నారు.. ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల సామరత్యాన్ని పెంపోందించడం, సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడం అనే అంశాలతో బడ్జెట్ రూపబడిందన్నారు..బడ్జెట్ లో ప్రధానంగా మౌలిక వసతులు మరియు ఆధారిత వృద్ధికి ప్రభుత్వం యొక్క కట్టుబాటు ను చూపించిందన్నారు..రాష్ట్రానికి సంబంధించిన పోలవరం, అమరావతి నిర్మాణాలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఇక బడ్జెట్ లో రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ కు అధికంగా నిధులు కేటాయించిన నేపథ్యంలో కర్నూలు టూ బళ్ళారి జాతీయి రహదారి ని నిర్మించాలని కోరారు...అలాగే పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు ఇండస్ట్రీరియల్ హబ్ లో ఇంటిగ్రేటెడ్ స్టీల్ హబ్ ను ఏర్పాటు చేయడంతో పాటు, మంత్రాలయం కి రైల్వే లైన్ వేయాలని ఎంపీ కోరారు.

## వినూత్న రీతిలో పసుపు ఉత్పత్తి

**పల్లె వెలుగు**



ఆదివాసీ రైతులు వినూత్న పద్ధతిలో పసుపు ఉత్పత్తి చేస్తున్నారు. థింసా ఆర్గానిక్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సహకారంతో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ స్లైసింగ్ రూపంలో పసుపును తయారు చేస్తున్నారు. పసుపును పొలం నుంచి సేకరిస్తున్న ఆదివాసీ రైతులు.స్లైసింగ్ పద్ధతిని రైతులకు పరిచయం చేస్తున్న ఎఫ్‌పీవో.

# 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ

**పల్లెవెలుగు బేతంచెర్ల (ఫిబ్రవరి 10):-**
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు జి.సేబారాణి. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కు కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసిన విధానాన్ని కచ్చితంగా రద్దు చేయాలని అందుకోసం ఈనెల 12వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు మేధావులు కదలి రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు జి.సేబారాణి పిలుపునిచ్చారు. బేతంచర్ల మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నుండి భారత్ బేకరీ సర్కిల్ , కొత్త బస్టాండ్, ఆటోనగర్, హనుమాన్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, సంజీవ్ నగర్, దుర్గా పేట, తాసిల్ పేట, అమ్మవారి శాల, గౌరీపేట, అంగళ్ళ బజార్, పాత బస్టాండ్ మీదుగా బైక్ ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య సిఐటియు జెండాను ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది కార్మికులు అసువులు బాసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను భారతదేశంలో మూడవసారి అధికారం లోకి వచ్చినటువంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ కోడ్లు గా చట్టాలు చేయడం చాలా దారుణమని వారు అన్నారు. పార్లమెంటులో అధిక బలం ఉన్న లోక్ సభలో లేబర్ కోడ్లు చట్టాన్ని అమలు చేసుకొని దొడ్డిదారిన రాజ్యసభలో కూడా అమలుపరచుకోవడానికి సిద్ధం కావడం అంటే కార్మికుల పట్ల వారి జీవితాల పట్ల ఏమాత్రం కనికరం లేని కర్కశమైన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకునేంతవరకు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, మరియు ప్రజా సంఘలను కలుపుకొని




12వ తేదీ జరగబోతున్న సార్వత్రిక సమ్మెతో పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడానికై ప్రతి ఒక్కరు కదలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి రామాంజనేయులు, ఎస్ కాజా బాషా, అంగన్వాడి నాయకులు షేబా,రమాదేవి, ఆటో మద్దిలేటి స్వామి, రామకృష్ణ కొన్ని, ఎస్ కే భాష, జె శ్రీనివాస్లు, రషీద్, లోకేష్, మద్దిలేటి స్వామి, వెంకటరమణ, టింగు, నాగరాజు, వెంకటస్వామి, రూల్స్ మద్దిలేటి, షఫీ, కుమార్, మధు, నరసింహులు, వెంకటేశ్వర్లు, మక్బూల్, ఎర్రన్న, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యంలో 'నాడి' పరీక్ష: నేటి ఆధునిక యుగంలో దాని ప్రాముఖ్యత ఎంత?

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నేటి కాలంలో డాక్టర్లు నాడి చూడడం లేదనే విమర్శలు సాధారణమయ్యాయి. అయితే, ప్రతి రోగికి నాడి పరీక్ష అవసరమా? మారుతున్న వైద్య పరీక్షల ట్రెండ్‌లో పల్స్ తనిఖీ ప్రాధాన్యతను విశ్లేషిస్తే ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. పాత కాలంలో వైద్యుడు రోగి చేయి పట్టుకుని నాడి చూసి రోగాన్ని ఇట్టే కనిపెట్టేసేవారు. కానీ నేటి మోడరన్ డయాగ్నొస్టిక్ యుగంలో ఈ పద్ధతి తగ్గుతూ వస్తోంది. "ఇప్పటి డాక్టర్లకు అసలు నాడి చూడడం వచ్చా?" అని సామాన్యులు తరచూ సందేహపడుతుంటారు. అయితే, వైద్య శాస్త్రం ప్రకారం ప్రతి రోగికి నాడి చూడడం తప్పనిసరి కాకపోయినా, కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఇది ప్రాణ రక్షణకు కీలకంగా మారుతోంది. ఎప్పుడు తప్పనిసరి? రోగి ప్రాథమిక ఆరోగ్య స్థితిని (వైటల్స్) అంచనా వేయడానికి నాడి పరీక్ష ఒక తక్షణ మార్గం. ముఖ్యంగా ఈ క్రింది సమస్యలతో బాధపడే వారికి పల్స్ చూడటం అత్యవసరం: గుండె సంబంధిత సమస్యలు: ఛాతీ నొప్పి, దడ, శ్వాస ఆడకపోవడం. తీవ్ర అనారోగ్యం: జ్వరం, ఇన్ఫెక్షన్లు, మైకము లేదా మూర్ఛ రావడం. దీర్ఘకాలిక వ్యాధులు: రక్తపోటు మధుమేహం, గుండె సంబంధిత మందులు వాడుతున్న వారు. అత్యవసర స్థితి: డీహైడ్రేషన్, షాక్‌కు గురవ్వడం లేదా వృద్ధ రోగుల విషయంలో నాడి తనిఖీ తప్పనిసరి. నాడి ద్వారా ఏం తెలుస్తుంది? ఒక్క పల్స్ తనిఖీ ద్వారా వైద్యులు రోగి గుండె స్పందన రేటు, లయ, రక్త ప్రసరణ వేగం మరియు రోగి యొక్క తక్షణ శారీరక స్థిరత్వాన్ని అంచనా వేయగలరు. ఈసీజీ, సీబీపీ వంటి ఆధునిక పరీక్షల నివేదికలు రావడానికి సమయం పడుతుంది, కానీ నాడి ద్వారా సెకన్ల వ్యవధిలోనే ప్రాథమిక సమాచారం లభిస్తుంది. అవసరం లేని సందర్భాలు..అన్ని వేళలా పల్స్ చూడాల్సిన అవసరం ఉండదని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపాటి చర్మ సమస్యలు ఉన్నప్పుడు. కేవలం ప్రిస్క్రిప్షన్ రెన్యువల్ కోసం వచ్చినప్పుడు. సాధారణ శారీరక సమస్యలు లేని ఫాలో-అప్ విజిట్స్ సమయంలో దీని ప్రాముఖ్యత తక్కువ. ముగింపు: ఆధునిక వైద్య పరికరాలు ఎన్ని వచ్చినా, అత్యవసర సమయాల్లో వైద్యుడి స్పర్శ (నాడి పరీక్ష) రోగి ప్రాణాలను



కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వైద్యపరంగా అవసరమైన ప్రతి సందర్భంలోనూ దీనిని విస్మరించకూడదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# మున్సిపాలిటీ 202627 బడ్జెట్‌కు ఆమోదం

### రూ. 10254.29 లక్షలతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మున్సిపాలిటీ.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల మున్సిపాలిటీ 202627 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 10254.29 లక్షలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన తో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఈ బడ్జెట్‌కు సభ్యులు ఆమోదం తెలిపారు. బడ్జెట్‌లో ఆదాయ వనరులుగా ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్ను, నీటి చార్జీలు, వ్యాపార లైసెన్స్ ఫీజులు, షాపు అద్దెలు, భవన అనుమతుల ఫీజులు, స్టాంప్ డ్యూటీ, ఇతర వివిధ ఆదాయాలను పొందుపరిచారు. అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, పథకాల నిధులు కూడా చేర్చారు. ఖర్చుల విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, నీటి సరఫరా, కార్యాలయ నిర్వహణ, సిబ్బంది జీతాలు, వాహనాల నిర్వహణ, ప్రజా ఆరోగ్య సేవలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పట్టణాభివృద్ధి దిశగా రోడ్లు, కాల్వలు, తాగునీటి లైన్లు, ఘన వ్యర్థాల నిర్వహణ, పార్కులు, ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. క్యాపిటల్ వ్యయాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, ఫ్లై ఓవర్స్, వంతెనలు, నీటి పంపిణీ పనులు, మురుగు కాల్వలు, తాగునీటి యూనిట్లు, యంత్ర సామగ్రి కొనుగోళ్లు, కంప్యూటర్ పరికరాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఈ బడ్జెట్




ద్వారా నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. బడ్జెట్ 202627 మూలధన వ్యయానికి భారీ కేటాయింపులు- నంద్యాల మున్సిపాలిటీ 202627 ఆర్థిక సంవత్సరానికి గాను మూలధన వ్యయానికి (క్యాపిటల్ ఎక్స్పెండిచర్) సంబంధించి భారీగా నిధులు కేటాయించింది. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చారు. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను కేటాయించినట్లు బడ్జెట్ అంచనాల ద్వారా స్పష్టమవుతోంది. 202425 సంవత్సరంలో ఖర్చు చేసిన మొత్తంతో పోలిస్తే, 202627 సంవత్సరానికి గాను బడ్జెట్ అంచనాలు గణనీయంగా పెరిగాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 202627 బడ్జెట్‌లో మొత్తం రూ. 41 కోట్ల 77 లక్షల 15 వేల రూపాయల మేర మూలధన వ్యయం ప్రతిపాదించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది భారీ



పెరుగుదలగా భావిస్తున్నారు. 202526 సవరణ బడ్జెట్ అంచనాల కంటే కూడా ఈ ఏడాది బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు మరింత నిధులు కేటాయించడం విశేషం. ఈ నిధుల ద్వారా పట్టణంలోని మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు విస్తృతంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. బడ్జెట్ అమలుతో నంద్యాల పట్టణ అభివృద్ధికి మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ వివిధ గ్రాంట్ ల ద్వారా దాదాపు 100 కోట్లు కేటాయిస్తామని తెలిపారని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న వెల్లడించారు. ఈ గ్రాంటు తో నంద్యాల పట్టణానికి మరింత ఊపు వస్తుందని మున్సిపల్ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో కమిషనర్ బి శేషన్న, మున్సిపల్ ఎమ్ ఈ గురప్పయాదవ్, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి డీఈలు నాగభూషణ్ రెడ్డి పవన్ కుమార్, రసూల్, శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ , శివ ప్రసాద్ రెడ్డి, రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి మెప్మా సీఎంఎం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# తెలుగుగంగ కాలువకు 2వేల క్యూసెక్కుల నీరు విడుదల- తెలుగు గంగ ఇంజనీర్ మురళీకృష్ణ

**రుద్రవరం.పల్లె వెలుగు**
తెలుగుగంగ ప్రధాన కాలువకు 2000క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు విడుదల చేసినట్లు ఆళ్లగడ్డ నియోజకవర్గం తెలుగు గంగ ప్రాజెక్టు కార్యనిర్వాక ఇంజనీర్ మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ నుంచి తెలుగుగంగ ప్రధాన కాలువకు నీరు విడుదల జరుగుతుందన్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితము బండి ఆత్మకూరు సమీపంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో తెలుగుంగ ప్రధాన కాలువకు గండిపడడంతో నీటి విడుదల నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కాలువ తెగినచోట మరమ్మత్తులు చేయించి రైతులకు యధావిధిగా సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.



# చిన్నయ్య స్వామి చెంచుగూడెం చెంచులకు ఆధార్ నమోదు





**రుద్రవరం.పల్లె వెలుగు :**
రుద్రవరం మండలం కోటకొండ గ్రామపంచాయతీ చిన్నయ్య స్వామి చెంచుగూడెం లో 40 మందికి ఆధార్ కార్డు లేక ప్రభుత్వ పథకాలలో భాగంగా పౌల్ట్రీ ఫాం ద్వారా మేలు రకం జాతి కోళ్లను అందజేయాలని చెంచుగూడెంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ సర్వే చేయగా ఆధార్ లేక ఇబ్బందులు పడుతున్నారన్న వార్త గత5 రోజుల క్రితం "పల్లె వెలుగు"దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన రుద్రవరం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మంగళవారం ఆమె ఆధ్వర్యంలో చెంచుగూడెంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటకొండ గ్రామ పంచాయతీ చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో ఆధార్ కార్డు లేని వారికి, ఫోన్ నెంబర్ ఆధార్ కు లింకు కాని వారికి పిలిపించి ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్యాంపును గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ కార్డ్ ఏర్పాటు చేసినందుకు గ్రామ చెంచులు ఎంపీడీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఏ హెచ్ ఏ బాలు నాయక్,డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర నాయక్, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోవా బన్ పై అసత్య ప్రచారాలు

**-ఖండించిన ఎస్ డి పి ఐ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10:-**
శ్రీశైలం అసెంబ్లీ పరిధిలో కోవా బన్ అంశంపై వాస్తవాలకు విరుద్ధంగా ప్రజలను పట్టించే విధంగా తేజస్వి ఛానల్ ప్రసారం చేసిన అసత్య వార్తలను సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ ఖండించారు. మంగళవారం వెలుగోడు లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కోవా బన్ అంశాన్ని రాజకీయ లాభాల కోసం వక్రీకరించి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని విద్వేషాన్ని రెచ్చగొట్టేలా తేజస్వి న్యూస్ ఛానల్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆధారాలు లేని ఆరోపణలతో వార్తలు ప్రసారం చేయడం జర్నలిజం విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్తంభంగా




బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ తేజస్వి న్యూస్ ఛానల్ తన బాధ్యతను విస్మరించి సమాజంలో అనవసరమైన ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేస్తుందని ఆరిఫ్ అన్నారు. అసత్య ప్రచారాలు చేసి ప్రజల మధ్య శాంతి సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కోవా బన్ అంశంపై ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలపై చర్చ జరగాల్సింది వాస్తవ ఆధారాల వల్ల కావాలి కానీ, తప్పుడు కథనాలతో ప్రజలను మభ్యపెట్టడం పూర్తిగా అనైతికమని ఆయన అన్నారు. తేజస్వి న్యూస్ ఛానల్ వెంటనే తమ వార్తలను ఉపసంహరించుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఇలాంటి బాధ్యత రహిత ప్రచారాలపై సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్డిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రజలు కూడా ఇటువంటి అసత్య ప్రచారాలు నమ్మకుండా వాస్తవాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పరిరక్షించే పోరాటంలో ఎస్ డి పి ఐ ఎప్పుడు ముందుంటుందని అసత్యాలకు ద్వేష రాజకీయాలకు తాము గట్టి ప్రతిఘటన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి తవుసిఫ్, ఉపాధ్యక్షులు హాఫిజ్ షఫీ, కమిటీ సభ్యులు ఫయాజ్ ఇమ్రాన్ ఇంతియాజ్ ఫజులుల్లాహ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు

**కేసముద్రం, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**
మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్నతో కలిసి మంగళవారం మండలం లోని వివిధ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా ఎరువుల దుకాణాలలోని యూరియా నిలువలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఎరువుల డీలర్ యూరియాను యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలని ఆదేశించారు. అలానే ఎప్పటికప్పుడు ఈ-పాస్ మెషిన్ లో అమ్మకపు వివరాలను పొందుపరచాలని కోరారు. యూరియా యాప్ రైతులకు చాలా సౌలభ్యకరంగా ఉందని తెలుపుతూ యూరియా యాప్ ద్వారా 2026 జనవరి 30 నుండి కేసముద్రం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా ఇప్పటి వరకు 4504 మంది రైతులు యూరియా బ్యాగులు బుక్ చేసుకొని 16707 బ్యాగులు కొనుగోలు చేసారని తెలిపారు.



## ఓటమి భయంతోనే సీఎం జిల్లాల రద్దు ప్రకటన

**బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్**

**వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**
మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పునర్విభజన ఉండదని ప్రకటనలు చేస్తున్నారని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. జిల్లాల రద్దు, కొత్త జిల్లాల ఏర్పాటు ఉండదని చెబుతూనే.. అవసరమైతే అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పడం రెండు నాలికల ధోరణి విధానాలకు నిదర్శనమని ఆయన అన్నారు.



పునర్విభజన లేదని తేల్చేసిన తర్వాత అసెంబ్లీలో చర్చ అవసరం ఏమిటని ప్రశ్నించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే జిల్లాల ప్రకటనపై స్పష్టమైన ష్టమైన వైఖరిని తెలిపి కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం అస్పష్టమైన ప్రకటనలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అయితే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం సగం వికారాబాద్ జిల్లాలో ఉండడంతో, తన నియోజకవర్గ ప్రయోజనాల కోసం జిల్లాలో విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని అన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆర్డిఓ

**కేసముద్రం, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీవీరభద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 14 నుండి మార్చి 01 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, సానిటేషన్, త్రాగునీరు, రవాణా సదుపాయం, విద్యుత్ అలంకరణ, వైద్య సదుపాయం, శాంతి భద్రతల రక్షణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మహాశివరాత్రి కార్యక్రమాలు ముగిసే వరకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలని, శానిటేషన్ విభాగంలో 8 సెక్టార్లుగా విభజించి షిఫ్ట్ ల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మూడు వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, త్రాగునీరు, విద్యుత్ ఆటంకాలు లేకుండా నిరంతరం అందించాలని, ఎక్సైజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ, ఎండోమెంట్, ఫైర్ తదితర విభాగాలు వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్వరూప, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, వైద్యాధికారిని విరాజిత, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, ఆర్ ఐ రవి, వివిధ విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఇదేనా పారిశుధ్య నిర్వహణ

**వార్డు పర్యటనలో సబ్‌కలెక్టర్ అసహనం**

**పాలకొండ ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**
స్థానిక నగర పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో పట్ల సబ్ కలెక్టర్ స్వప్ ల్ పవర్ జగన్నాథ్ తీవ్ర అసహనం చెందారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. మెయిన్ రోడ్డుతో పాటు నెయ్యలవీధి, లుంబురు వారి వీధి, గారం కాలనీ, నగర పంచాయతీ కార్యాలయం పరిశీలించారు. ఎక్కడికక్కడ కాలువల్లో చెత్త పెరిగిపోయి ఉండడంతో తీవ్ర అసహనం చెందారు. ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని అధికారులను హెచ్చరించారు. ప్రతిరోజు చెత్త సేకరణ చేపట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లే చెత్త సేకరణకు వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు.

## దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ



**పల్లె వెలుగు శ్రీశైలం.**
శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ వారు శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ బి.రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి వి.కె..సీనా నాయక్ ఈ పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమములో ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, పలువురు అర్చక స్వాములు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది.ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కార్యనిర్వహణాధికారి అర్చకస్వాములు, వేదపండితులు, ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు దుర్గామల్లేశ్వర దేవస్థానం సిబ్బందికి సంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాల సమర్పణ సంకల్పం పఠించబడింది. అనంతరం నూతన వస్త్రాలకు పూజాదికాలు జరిపించబడ్డాయి.ఆ తరువాత మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు ఫలపుష్పాలు, అమ్మవారికి పసుపు, కుంకుమలు గాజులు, సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.?

## ఫిబ్రవరి 13న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
హాల్వి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా రాక కర్నూలులో పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ నేతలు



మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం హాల్వి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారు. ఫిబ్రవరి 13వ తేదీ (శుక్రవారం) జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జిల్లా నేతలు విడుదల చేశారు. ఘన స్వాగతం పలకాలి: జిల్లా ఇన్చార్జులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జులు పులిగుంట్ల గోపి మాదిగ, దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు లభించిన తర్వాత మందకృష్ణ మాదిగ గారు తొలిసారి జిల్లాకు వస్తున్నారని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనలో మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అత్యధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి?.ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి భారీగా తరలిరావాలని కోరారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ, రాష్ట్ర నాయకులు రాచపూడి ఆనంద్ మాదిగ, కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి మాదిగ, టౌన్ అధ్యక్షులు పాముల కుమార్ మాదిగ, నాయకులు చందు మాదిగ, లక్ష్మణ్ మాదిగ, స్టాలిన్ మాదిగ, ప్రసాద్ మాదిగ, ప్రతాప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం, సామాగ్రితో బయలుదేరిన సిబ్బంది

**కేసముద్రం, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు :**
బుధవారం జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డోర్నకల్ నిర్మల హైస్కూల్, రైల్వే హాస్పిటల్, కేసముద్రం ఏఎంసీ మార్కెట్, తొర్రూరు ఆర్యభట్ట హైస్కూల్, మరిపెడ సెంట్ అగస్టీన్ హైస్కూల్ తదితర డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రి తీసుకొని పోలింగ్ సిబ్బంది బయలు దేరారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు స్వయంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.



## శ్రీవివేకవర్థిని విద్యార్థులచే ఓటరు చైతన్య అవగాహన ర్యాలీ




**కేసముద్రం, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**
నేడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకొని సరైన నాయకుణ్ని ఎన్నుకోవాలనే ఉద్దేశంతో శ్రీవివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు "ఓటు మన హక్కుమన బాధ్యత", "నిజాయితీగా ఓటు వేయండి", "ప్రలోభాలకు లోనుకాకండి" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర ఎంత కీలకమో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మనకు లభించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక గొప్ప ఆయుధంలాంటిదన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు విలువను గుర్తించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సమాజ అభివృద్ధికి దోహదపడే సరైన నాయకుణ్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండాల శివరాత్రి వేడుకల ఆహ్వాన పత్రిక

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అందజేత**

**వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి /రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



దక్షిణ కాశి శ్రీశ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం వెల్దండ మండలం గుండాల గ్రామంలో నిర్వహించు మహాశివరాత్రి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మంగళవారం ఆయన నివాసంలో ఆలయ చైర్మన్ ,పూజారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ మల్లెపల్లి సందీప్ రెడ్డి, పూజారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయ క్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు సురేందర్ రెడ్డి, శేఖర్, పుల్లయ్య, కడారి శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కృష్ణయ్య శర్మ, శివకుమార్ శర్మ, సురేష్ శర్మ, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా పోలే తిరుపతయ్య ఏకగ్రీవ ఎన్నిక**

**వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి/రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



వెల్దండ మండల కేంద్రంలో మంగళవారం ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పోలే తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా పకాడి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల లింగయ్య, గౌరవ అధ్యక్షునిగా రాత్లావత్ జాను నాయక్ , కోశాధికారిగా వద్యావత్ శీను నాయక్, సహాయ కోశాధికారిగా లోకి లాల్ నాయక్, పోలే రమేష్ సలహాదారులుగా చొప్పరి లాలయ్య, వద్యావత్ తిరుపతి నాయక్ మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆటో డ్రైవర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అత్యధిక ర్యాంకులు రావాలి

**పల్లె వెలుగు దినపత్రిక.**
జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అత్యధిక ర్యాంకులు సాధించాలని మున్సిపల్ అధికారులకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సూచించారు. అమరావతిలోని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన విశాఖపట్నం, రాజమహేంద్రవరం రీజియన్లలోని మున్సిపల్ అధికారులు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి అవగాహన కల్పించాలని తెలిపారు.గతంలో వచ్చిన లోపాలు సరిదిద్ది మెరుగైన ప్రతిభ చూపించాలన్నారు.

# కీసరగుట్ట శుచి, శుభ్రత లేకుండా లడ్డు తయారీ






**పల్లె వెలుగు దినపత్రిక. కీసర.**
మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కీసర గుట్ట(కేసరి గిరి) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రంగా ఉండాల్సిన ప్రసాదంపైనే ఇప్పుడు ప్రశ్నలు మొదలయ్యాయి.భక్తులకు అందిస్తున్న లడ్డూ తయారీలో శుచిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. హెయిర్ క్యాప్‌లు, గ్లౌజ్‌లు లేకుండానే లడ్డూ తయారీ జరుగుతోందని, వంటశాల పరిశుభ్రతపై కనీస పర్యవేక్షణ కూడా లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, దేవస్థానాల స్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, అవి కాగితాలకే పరిమితమై క్షేత్రస్థాయిలో అమలవ్వడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా,ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ ఉత్సవాల కోసం లక్షలాది భక్తులు కీసరగిరికి తరలివచ్చే అవకాశం ఉండటంతో,ఈ భారీ రద్దీని ఆసరాగా చేసుకుని అక్రమ సంపాదన లక్ష్యంగా పెట్టుకునే ఈ నిర్లక్ష్యం జరుగుతోందా? అన్న అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారు.లడ్డూల బరువుల్లో తేడాలు, ముడి పదార్థాల నాణ్యతపై సందేహాలు, నాణ్యత తనిఖీ కమిటీ లేకపోవడం. ఇవన్నీ ఇప్పుడు పెద్ద చర్చకే దారితీస్తున్నాయి.ఈ పరిస్థితిపై ఆలయ ఛైర్మెన్ తాటకం వెంకటేష్ శర్మ,కార్యనిర్వాహక అధికారి కట్టా సుధాకర్ రెడ్డిలు..తక్షణమే స్పందించి, లడ్డూ తయారీ విభాగంపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల వేళ కూడా నిర్లక్ష్యం కొనసాగితే అది భక్తుల ఆరోగ్యానికే కాదు, ఆలయ ప్రతిష్ఠకే మచ్చ పడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థానం కళ్లు తెరచి కఠిన చర్యలు తీసుకుంటుందా? లేదా ఈ వివాదం మరింత ముదిరుతుందా? అన్నది వేచి చూడాల్సిందే..!

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి -కలెక్టర్ బి.చంద్రశేఖర్





**పల్లె వెలుగు దినపత్రిక.**
మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో ఏర్పాటు చేసిన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో ఏర్పాటు చేసిన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ జాగ్రత్తగా రాయాలన్నారు. పోలింగ్ రోజున ఉదయం 6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ను తెరవడం చేయాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోనున్న 3,09,097 మంది. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఈ నెల 11న నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, 161 వార్డులకు సంబంధించి 473 పోలింగ్ కేంద్రాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుందని, హాలియా మున్సిపాలిటీలోని 10వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందుకుగాను ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఓటరు చీటీలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు సిబ్బందిని నియమించడంతో పాటు, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని, డీఆర్సీ కేంద్రాల ద్వారా పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు..మున్సిపల్ ఎన్నికలకు 2,855 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నదని, వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. డీఆర్సీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిబ్బందికి బస్సులు ఏర్పాటు చేసి పంపిస్తున్నట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించామని, గత మున్సిపల్ ఎన్నికల్లో 79.5% ఓట్లు పోల్ కాగా, ఇటీవలి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 89% ఓట్లు పోలయ్యాయని, పోలింగ్ ను పెంచేందుకు గాను అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆడియో క్లిప్ ద్వారా ఓటు వేసే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు..నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఆర్జాలబావి వద్ద ఉన్న ఎస్‌డబ్ల్యూసీ గోదాంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు, దేవరకొండ, చండూరు, చిట్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఎస్‌ఎల్‌బీసీ సమీపంలో ఉన్న సోషల్ వెల్‌ఫేర్ బాలిక రెసిడెన్షియల్ పాఠశాలలో, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఎక్కడైనా డబ్బు, మద్యం పంపిణీ జరుగుతున్నట్లయితే తక్షణమే స్పందించి సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులను జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# 'నేను ఠాకూర్, నాతో పెట్టుకోవద్దు'-కస్టమర్‌ను దూషించిన బ్యాంకు ఉద్యోగిని



**పల్లె వెలుగు దినపత్రిక.**
ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగిని ఒక కస్టమర్‌ను కులపరంగా దూషించింది. 'నేను ఠాకూర్, నాతో పెట్టుకోవద్దు' అని పదే పదే బెదిరించింది. లాప్‌టాప్‌ను విసిరేందుకు ప్రయత్నించింది. ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో బ్యాంకు ఉద్యోగిని తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగిని ఒక కస్టమర్‌ను కులపరంగా దూషించింది. 'నేను ఠాకూర్, నాతో పెట్టుకోవద్దు' అని పదే పదే బెదిరించింది. లాప్‌టాప్‌ను విసిరేందుకు ప్రయత్నించింది. ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో బ్యాంకు ఉద్యోగిని తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. హెడీఎఫ్‌సీ పాంకి బ్రాంచ్ మహిళా ఉద్యోగిని ఆస్తా ఒక కస్టమర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని దూషించింది. తన కులాన్ని ప్రస్తావిస్తూ బెదిరించింది. 'నేను ఠాకూర్. నాతో పెట్టుకోవద్దు. నీ అంతు చూస్తా' అని హెచ్చరించింది. లాప్‌టాప్‌ను ఎత్తి ఆ వ్యక్తిపైకి విసిరేందుకు ప్రయత్నించింది. బ్యాంకులోని మిగతా సిబ్బంది ఆమెను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ బ్యాంకు ఉద్యోగిని తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రధాన ప్రైవేట్ బ్యాంకు కస్టమర్‌ను కులం పేరుతో దూషించి బెదిరించడం, వృత్తికి విరుద్ధంగా ఆమె ప్రవర్తించడాన్ని పలువురు తప్పుపట్టారు. మరోవైపు కొందరు ఈ వీడియో క్లిప్‌ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు ట్యాగ్ చేశారు. సమగ్ర విచారణ జరిపి తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే హెచ్‌డీఎఫ్‌సీ దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# సామాన్యులకు తొలి ప్రాధాన్యత –మంత్రి ఆనం



**పల్లె వెలుగు దినపత్రిక.**
మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాలకు వచ్చేవారిలో సామాన్యులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. వారి భద్రత విషయంలో సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. మహాశివరాత్రి నేపథ్యంలో మంత్రి దేవాదాయశాఖ అధికారులతో మంత్రి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శైవక్షేత్రాలతోపాటు శ్రీశైలం, కోటప్పకొండ వంటి ప్రధాన ఆలయాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన దేవాలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. దేవాలయాలకు దూర ప్రాంతాల నుండి వచ్చేవారికి త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీక్షలు, మాలధారణలతో దేవాలయాలకు వచ్చేవారికి అగౌరపరిచేలా ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాలు, బిస్కెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దేవాదాయశాఖ జారీచేసిన ఎస్ఓపిని అమలు చేయాలని పేర్కొన్నారు.

# రామాయంపేటలో బీఆర్ఎస్ భారీ రోడ్ షో

-కాంగ్రెస్ పాలనపై హరీష్ రావు తీవ్ర విమర్శలు
-హామీల అమలుపై ప్రశ్నల వర్షం
-కారు గుర్తుకే ఓటేయాలని పిలుపు

(పల్లె వెలుగు దినపత్రిక): మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు నిర్వహించిన భారీ రోడ్ షోకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు కాంగ్రెస్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రసంగంలో హరీష్ రావు మాట్లాడుతూ, ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని ఆరోపించారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లినా భాషా స్థాయి మారలేదని వ్యాఖ్యానిస్తూ, వ్యక్తిగత వ్యాఖ్యలతో



ప్రజలకు మేలు జరగదని అన్నారు. పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారని, దేవాలయాలు, చర్చిలపై ఒట్టేసి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రామాయంపేటకు వచ్చి బహిరంగంగా చర్చకు సిద్ధమా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్, మహిళలకు రూ.2,500తో పాటు తులం బంగారం వంటి హామీలు అమలయ్యాయా అని ప్రశ్నించారు. రైతుబంధుకు ఎసరు పెట్టారని, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, కేసీఆర్ కిట్ వంటి పథకాలు నిలిచిపోయాయని అన్నారు. కేసీఆర్ హయాంలోనే రామాయంపేటకు డిగ్రీ కాలేజీ, ఆర్డీవో కార్యాలయం వచ్చాయని, రోడ్లు అభివృద్ధి చేసి భూముల విలువ పెరిగిందని గుర్తు చేశారు. రైతులకు యూరియా సరఫరా, విద్యుత్ సరఫరాపై కూడా విమర్శలు గుప్పించారు. గతంలో 24 గంటల కరెంట్ ఉండేదని, ఇప్పుడు సరైన సరఫరా లేదని అన్నారు. ప్రజలకు సేవ చేసే నాయకులు కావాలా, గుండాగిరి చేసే వారు కావాలా ఆలోచించాలని కోరారు. తమ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని స్పష్టం చేస్తూ, జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రామాయంపేట అభివృద్ధి ఆగకూడదంటే కారు గుర్తుపై ఓటేయాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

బీఆర్ఎస్ పార్టీ మునిసిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ భాస్కర్ రావు

వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి / రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక): కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా వెల్దండ మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు మంగళవారం ఓ ప్రకటన కల్వకుర్తి ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఓటర్లందరూ.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న 22 వార్డుల అభ్యర్థులను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనసారా వేడుకుంటున్నానని తెలిపారు.?



# శ్రీశైలంలో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజు

## హంస వాహనంపై దర్శనమిచ్చిన స్వామి అమ్మవారు







పల్లె వెలుగు శ్రీశైలం
నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి మూడవ రోజు భ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునస్వామి హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో హంస వాహనంలో ఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివేళ్ళగా రాజగోపురం గుండ హంస వాహనంపై స్వామిఅమ్మవార్లను ఊరేగింపుగా బాజా బజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహారించేందుకు హంస వాహనంపై స్వామి అమ్మవార్లు విహారిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవమూర్తుల ముందు కళాకారుల ఆటపాటలు నృత్యాలు, కోలాటాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు దంపతులు అర్చకులు అధికారులు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

పట్టించుకోని విద్యుత్ అధికారులు

వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి /రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక): ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, పలుమార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ అధికారులు కరెంట్ వైర్లతో రైతుల కష్టాలు పడుతున్నారు. మండల పరిధిలోని రాచూరు నుండి తిమ్మినోని పల్లికి వెళ్లే ఎల్ టి లైన్ కి సంబంధించిన కరెంట్ వైర్లు మనిషికి చెయ్యెత్తితే అందేంత కిందకి ఉండటం వలన ఎప్పుడు ప్రమాదాలకు గురవుతామోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. వైర్లు ప్రమాదకరంగా ఉండటం చేత వ్యవసాయ పొలంలో సేద్యం చేయాలంటే కరెంటు వైర్ల భయంతో వ్యవసాయం చేయడం లేదని ఓ రైతు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.?



# ఆ రోడ్డుపై ప్రయాణం అంటేనే జంకుతుండ్రు

వెల్దండ ఫిబ్రవరి 10 ప్రతినిధి/ రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక): వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి చౌరస్తా (అడ్డా రోడ్) నుంచి పోలేపల్లి చౌరస్తా వరకు 9 కిలోమీటర్ల మేర 40 నిమిషాలకు పైగా ప్రయాణం పడుతుందని, ఆ రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రాణం జంకుతోందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా రోడ్డంతా గుంతల మయమై ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై మండల కేంద్రానికి విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా.. విన్నవించినా ఎవరు స్పందించడం లేదని, పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోయినా స్పందించలేదని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే నూతన బీటీ రోడ్డును మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# మీ భూమి మీ హక్కు- గ్రామసభ ఘన విజయం

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10
ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ & బీ గెస్ట్ హౌస్ నందు, కలుగొట్ల గ్రామం ఎమ్మిగనూరు మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ గ్రామసభ ఘన విజయంపై ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే . డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రజలు అత్యంత ఉత్సాహంగా, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కలుగొట్ల, తిమ్మాపురం, దైవందిన్నె గ్రామాల ప్రజలకు అలాగే గ్రామసభ నిర్వహణలో సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. గ్రామసభతో పాటు అనంతరం జరిగిన పార్టీ కేడర్ సమావేశం కూడా అత్యంత విజయవంతంగా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక హామీలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగా గాజులదిన్నె ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 3.5 టీఎంసీల నుంచి 4.5 టీఎంసీలకు పెంచడం, శ్రీ గురురాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరమ్మత్తు పనులు, ఎమ్మిగనూరు బైపాస్ రోడ్ మరియు ఎమ్మిగనూరు మాలపల్లి రోడ్డు అభివృద్ధి, కర్నూలు తొర్నగల్ రైల్వే లైన్,



ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు, గ్రామాల్లో శ్మశాన వాటికల స్థలాల కేటాయింపు, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం, గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి, ప్రభుత్వ లోగో మరియు కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అలాగే బడగజంగాల సమాజాన్ని షెడ్యూల్డ్ కులాల్లో చేర్చే అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. 2002 సంవత్సరంలో భూసేకరణ పథకం ద్వారా 82 మంది ఎస్సీ మహిళా లబ్ధిదారులకు ఇచ్చిన 131 ఎకరాల భూమిని, గతంలో 22–ఎ నిషేధ జాబితా నుంచి తొలగించి, ప్రస్తుతం పట్టా భూమిగా మార్పు చేసి లబ్ధిదారులకు హక్కులు కల్పించినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో కలుగొట్ల గ్రామ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఆడుకున్న గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు బట్టబయలయ్యాయని విమర్శించారు. అలాగే కార్యక్రమం ద్వారా పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు నిజమైన పాలన అందిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, అందుకే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కలుగొట్ల, తిమ్మాపురం, దైవందిన్నె గ్రామాల ప్రజలు, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ చంద్రశేఖర్ , రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మండల కమిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

(పల్లె వెలుగు దినపత్రిక): పెండింగ్లో ఉన్న 7 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న ఏడు వేల కోట్ల రూపాయలు బకాయి ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను విడుదల కోసం విద్యార్థులు జిల్లా పరిషత్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలి వచ్చి ప్రదర్శన నిర్వహించారు. ఈ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నాయని, పరీక్షలకు అనుమతించబోమని విద్యార్థులను బెదిరించి విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. రేపు జరగబోయే బడ్జెట్ సమావేశాలలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ అంశంపై చర్చించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో కళాశాలలు విద్యార్థులలే ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు చెల్లించాలని లేకపోతే పరీక్షలకు అనుమతి ఇవ్వబోమని అంటున్నారన్నారు. చిన్న చిన్న బడ్జెట్ కళాశాలలు కూడా నిర్వహణ అగమ్యగోచరంగా ఉంటుందన్నారు. తక్షణమే ప్రభుత్వ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాడతామన్నారు. అనంతరం సమ్యసలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కి ఎస్ ఎఫ్ ఐ బఅందం ఇవ్వడం జరిగింది. దీనిపై కలెక్టర్ షాన్ మోహన్ స్పందించి ప్రభుత్వానికీ తెలియజేస్తామని అన్నారన్నారు. జిల్లాలో ఏ కళాశాల కూడా విద్యార్థుల హాలు టికెట్లు, సర్టిఫికెట్లు అంపకుండా చూస్తామన్నారన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో కళాశాలలుఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా, నగర నాయకులు సంజరు, సాహిత్, జైరామ్, అమృత, నాని, సత్యం, రాజు, గమినివేలు, ఆదర్శ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకకు హాజరైన–ఎమ్మెల్యేడాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 10
విశాల గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నందవరం మండల డిప్యూటీ ఎంపీడీఓ సందీప్ కుమారుడి వివాహ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.(ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, నందవరం ఎంపీడీఓ, నందవరం మండల టీడీపీ అధ్యక్షులు, మండల నాయకులు, పట్టణ కార్యదర్శి, టౌన్ బ్యాంకు డైరెక్టర్స్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





పల్లె వెలుగు

బుధవారం 11-02-2026

# సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల గ్రౌండ్ లో నిర్వహణ

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ ఎడిషన్ సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు. ములుగు జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీ రామ్మోహన్ ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు 9వ తేదీ 10వ తేదీ రెండు రోజులపాటు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల గ్రౌండ్ వేదికగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు రోజులపాటు 28 అంశాల క్రీడా పోటీలలో సుమారు 1100 మంది పైచిలుకు క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు



ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపొందిన మరియు పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, షీల్డ్స్ లతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ బి వేణు, ఐ టి డి ఏ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు పిడి మల్లయ్య , పీటిలు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగానికి 18 గుర్తింపు కార్డులో ఏదో ఒకటి సరిపోతుంది

-మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి.

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**

ములుగు కొత్త మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు. కోవచ్చని ఆయన స్పష్టం చేశారు.అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి: ఓటర్ గుర్తింపు కార్డు. ఆధార్ కార్డు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు. ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు.డ్రైవింగ్ లైసెన్స్. పాన్ కార్డు.ఫోటోతో కూడిన ఎస్సీ /ఎస్టీ /బీసీ కుల ధృవీకరణ పత్రాలు. భారతీయ పాస్‌పోర్టు. ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు.ఎంపీ /ఎమ్మెల్యే /ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు.దివ్యాంగుల గుర్తింపు కార్డు.పట్టాదార్ పాస్ పుస్తకం. రేషన్ కార్డు.ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు.పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి



అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

-ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది.

-పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశాం.

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**

బుధవారం జరగనున్న ములుగు మున్సిపాలిటీ ఒకటవ పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ




ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని వివరించారు. ములుగు మున్సిపాలిటీ లో 20 వార్డులకు గాను 83 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 13వేల 500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓలను నియమించడంతో పాటు ఎఫ్ ఎస్ సి, ఎస్ ఎస్ టి బృందాలతో వందమంది



అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 40 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది పుష్కరాలు 2027 ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10,**

పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.(ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్



అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల శాఖ, వైద్య, పర్యాటక శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రాపౌట్ వల్ల తీవ్ర నష్టం -డా.బెల్లి యాదయ్య

**ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**

గ్రామీణ పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో డిగ్రీ చదువును విజయవంతంగా పూర్తి చేయాలని, డ్రాపౌట్ గా మారితే జీవితంలో పై చదువుకు వెళ్లే అవకాశాన్ని, ఉన్నతోద్యోగాలను కొల్పోతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గ్రామీణ పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో డిగ్రీ చదువును విజయవంతంగా పూర్తి చేయాలని, డ్రాపౌట్ గా కొల్పోతారని కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.

# 'సేవ చేసేవారికే ఓట్లు వేసి గెలిపించాలి'

**ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**

సేవ చేస్తూ, మీలో ఒకడిగా ఉంటూ గాంధీనగర్ అభివృద్ధికి పాటుకుడుతున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ 39వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లివేణు యాదవ్ ఓటర్లను కోరారు. సోమవారం 39వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో నల్లగొండ 39వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లివేణు యాదవ్.సేవ చేస్తూ, మీలో ఒకడిగా ఉంటూ గాంధీనగర్ అభివృద్ధికి పాటుకుడుతున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ 39వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లివేణు యాదవ్ ఓటర్లను కోరారు.

# ఏకలవ్య పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం.. ఫిబ్రవరి 20 ఆఖరు తేదీ

**టేకులపల్లి, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**




టేకులపల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని బద్దుతండ ఏకలవ్య ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ తెలిపారు. టేకులపల్లిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని బద్దుతండ ఏకలవ్య ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్ స్కూల్ లో దరఖాస్తు చేయదలిచిన షెడ్యూల్ తెగల (ఎస్టీ) వర్గానికి చెంది.. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని ఆయన కోరారు. ఏకలవ్య స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ నెల 31 మార్చి నుంచి 2013, 31 మార్చి 2019 మధ్య జన్మించిన వారై ఉండాలని ప్రిన్సిపాల్ వెల్లడించారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని ఆయన చెప్పారు. అలాంటివారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షకు మించకూడదని పేర్కొన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 20వ తేదీలోపు సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. 6వ తరగతిలో మొత్తం సీట్లు 60 ఉంటాయని, వీటిలో 30 బాలురు, 30 బాలికలకు కేటాయించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాలలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదవాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# ఉపాధి హామీలో అక్రమాలు జరిగితే సహించేది లేదు : అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్

**ఫిబ్రవరి 10 పల్లె వెలుగు:**

గ్రామాల్లో జాబ్ కార్డులు అప్‌డేట్ లేకపోవడంతోపాటు రికార్డులు అస్తవ్యస్తంగా ఉండడం పట్ల సిద్దిపేట జిల్లా అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించి పనులు మొక్కుబడిగా చేపట్టి చేతులు దులుపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగితే సహించే ప్రసక్తే లేదని సిద్దిపేట జిల్లా అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ 4వ విడత ప్రత్యేక సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 230 పనులు చేపట్టగా.. అందులో మూడు కోట్ల 95 వేల రూపాయలు చెల్లించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల వివరాలను ప్రజాదర్బార్‌లో గ్రామపంచాయతీ వారిగా వివరాలను వెల్లడించారు. చాలా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వివరాలు అందుబాటులో ఉంచడంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. కొన్ని గ్రామాల్లో ఎంబీ రికార్డు లేకుండానే బిల్లులు చెల్లించారని.. పనులు చేయకుండా చేసినట్లు రికార్డులో కూలీల పేర్లు నమోదు చేశారని సామాజిక తనిఖీలో వెలుగులోకి వచ్చాయి. ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల..గ్రామాల్లో జాబ్ కార్డులు అప్‌డేట్ లేకపోవడంతోపాటు రికార్డులు అస్తవ్యస్తంగా ఉండడం పట్ల సిద్దిపేట జిల్లా అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించి పనులు మొక్కుబడిగా చేపట్టి చేతులు దులుపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో ఉపాధి సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల మంతూర్ సర్పంచ్ పర్వేజ్ అహ్మద్ మండిపడ్డారు. అన్ని గ్రామాల్లో ఉపాధి రికార్డులు సరిగా లేకపోవడం సామాజిక తనిఖీ బృందం బయట పెట్టింది. అనంతరం అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి కూలీలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదన్నారు. రికార్డులు, జాబ్ కార్డు ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా సిబ్బంది పనితీరు మార్చుకోవాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్, అంబుజుమాడ్ ఖాజా అరీఫ్ అల్లి, క్యూ సి ఓ సంతోష్ రెడ్డి, విజిలెన్స్ మేనేజర్ గణేష్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ అంజా గౌడ్, స్టేట్ రిసోర్స్ పర్సన్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, పీఆర్ ఏఈ రామ్ కుమార్, ఏపీఓ జనార్దన్, ఎంపీఓ శివకుమార్, సర్పంచులు రేకుల నరసింహారెడ్డి, పర్వేజ్ అహ్మద్, మాసంపల్లి రాజు, సోమని నిర్మాల, ఉశిగారి స్వామి, చిందం శశికాంత్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'అభివృద్ధిని చూసి కారు గుర్తుపై ఓటేసి గెలిపించండి'

**నీలగిరి, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు**



ఈ నెల 11న జరిగేటువంటి మున్సిపల్ ఎన్నికల్లో నల్లగొండ 8వ డివిజన్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటేయాలని ఆ పార్టీ అభ్యర్థి చిన్నాబత్తిని జ్ఞానసుందరమ్మ జయప్రకాశ్ ఓటర్లను కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని నల్లగొండ 8వ డివిజన్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటేయాలని ఆ పార్టీ అభ్యర్థి చిన్నాబత్తిని జ్ఞానసుందరమ్మ జయప్రకాశ్ ఓటర్లను కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని లుయిజ్‌నగర్, చైతన్యపుర కాలనీ, గణేష్ నగర్, అక్కలాయిగూడెంతో పాటు పలు కాలనీల్లో ఆమె కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించి ఓటేయాలని అభ్యర్థించారు. కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణం అన్నిరకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

# కేంద్ర బడ్జెట్ కుటిల వ్యూహం

ఫిబ్రవరి 10 పల్లెవెలుగు:
బూర్జువా వర్గానికి అత్యున్నతమైన దివ్యవాణి ఐ.ఎం.ఎఫ్. అటువంటి సంస్థే ఇండియా బడ్జెట్‌లో ప్రకటించిన జిడిపి అంచనాలు నమ్మదగ్గవి కావని ప్రకటించింది. అటువంటప్పుడు బడ్జెట్‌లో పేర్కొన్న వివిధ అంచనాలు, వృద్ధిరేటు సంఖ్యలు, జిడిపి అంచనాలు వగైరాలన్నింటకీ పెద్దగా విలువ లేదు. నిజానికి, అనేక రకాల పన్నులను ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రకటించింది. వాటి ద్వారా ప్రభుత్వానికి వచ్చే అదనపు ఆదాయం ఎంత ఉండనుంది? అన్నది గాని, లేకపోతే తగ్గిపోయే ఆదాయం ఎంత అన్నది గాని అంచనాల్లో ఇవ్వనేలేదు. అయినప్పటికీ, బడ్జెట్ అంకెల్ని బట్టి దాని వ్యూహం ఏ దిశగా ఉండబోతోంది అన్నది చెప్పవచ్చు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్న స్థితిలో ఈ బడ్జెట్ వెనుక ఉన్న వ్యూహం పూర్తిగా కుటిలత్వంతో కూడుకుని వుంది. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి: గత వందేళ్ళ కాలంలో ఎన్నడూ చూడనంత తీవ్ర స్థాయిలో దేశంలో ఆర్థిక అసమానతలు కొట్టవచ్చినట్టు పెరిగిపోయాయి. ప్రణాళికా సంఘం తన తొలి సంవత్సరాల్లో పేదరికం ఉన్నట్టు నిర్ధారించడానికి ఎంపిక చేసిన ప్రమాణాల మేరకు (తలసరి ఆహారంలో ఎన్ని కేలరీల శక్తి కనీసం ఉండాలన్న ప్రమాణం) చూసినప్పుడు పూర్తి పేదరికంలోకి దిగజారిపోతున్నవారి సంఖ్య భారీగా పెరిగిపోతోంది. దేశంలోని విద్యావంతులైన యువజనుల్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగం చాలా తీవ్ర స్థాయికి చేరింది. ఈ సమస్యలన్నింటికీ ఒక ఉమ్మడి పరిష్కారం ఉంది. సామాన్య ప్రజల కొనుగోలుశక్తిని భారీగా పెంచడమే ఆ పరిష్కారం. ద్రవ్య లోటు పెరగకుండా, ఈ విధంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి కావలసిన ధనాన్ని సమీకరించాలంటే సంపన్నుల మీద అదనంగా పన్నులు వేయడమే మార్గం. ఇలా సమీకరించిన ధనం ప్రజలకు అందిస్తే అప్పుడు దేశం మొత్తం మీద డిమాండ్ పెరుగు తుంది. ఎక్కువగా ఉపాధి కల్పనకు దారి తీసే వస్తూత్పత్తికి అది దోహదం చేస్తుంది. పేదరికం నుండి విముక్తి కూడా దొరుకుతుంది. ఆర్థిక అసమానతలు కూడా ఒకమేరకు తగ్గుతాయి. సరిగ్గా దీనికి పూర్తి వ్యతిరేక దిశ తీసుకోవడంలోనే ఈ బడ్జెట్ కుటిలత్వం వెల్లడౌతోంది. జిడిపి లో పన్నుల ద్వారా లభించే ఆదాయం శాతం పెరగాల్సింది పోయి తగ్గుముఖం పట్టింది. 2023-24లో, 2024-25లో ఇది11.5 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 11.4కి తగ్గింది. 2026-27లో 11.2కి మరింత తగ్గింది. దీనికి తోడు ద్రవ్య లోటు 2024-25లో 4.8 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 4.4 శాతం, 2026-27లో 4.3 శాతం ఉంది. అందుచేత మొత్తం ప్రభుత్వ వ్యయం కుదించబడింది. అటు సంపన్నుల మీద పన్నులు పెంచడానికి కాని, ఇటు ద్రవ్యలోటును పెంచడానికి కాని ప్రభుత్వం సిద్ధం కాలేదు. అదే పెట్టుబడి వ్యయాన్ని చూస్తే 2024-25 లో అది జిడిపిలో 4.0 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.9 శాతంగా ఉంది. 2026-27కి అది 4.4 శాతానికి పెరిగింది. అయితే ఈ పెట్టుబడి వ్యయం పెరుగుదల కూడా ఒక భ్రమే. కేంద్ర ప్రభుత్వం స్వయంగా చేపట్టే పెట్టుబడి వ్యయం 2023-24లో, 2024-25లో 3.2 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.1 శాతం ఉంటే ఇప్పుడు 2026-27 లో కూడా 3.1 శాతమే ఉండనుంది. మరి పెరగనున్నది ఏమిటి? పెట్టుబడి ఆస్తులు (కాపిటల్ ఎసెట్స్) పెంచుకోడానికి సహాయంగా ఇచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ 0.8 శాతం నుండి 2026-27లో 1.3 శాతానికి పెరగనుంది.



అయితే ఇందులో ఉపాధి హామీ పథకం కింద ఇచ్చేది కూడా కలిసి వుంది. ఇప్పుడు ఆ పథకం కింద చేసే ఖర్చులో రాష్ట్రాల వాటా పెరిగింది. గతంలో కేంద్రం వాటా 90, రాష్ట్రాల వాటా 10 శాతం గా ఉండేది. ఇప్పుడు అది 60:40గా మారింది. ఇందులో రాష్ట్రాలు గనుక తమ వంతు ఖర్చుకు కావలసిన నిధులను సమీకరించుకోలేకపోతే అప్పుడు కేంద్రం తన వంతు ఖర్చు చేయనక్కరలేదు. ఇప్పటికే నిధుల లేమితో తిప్పలు పడుతున్న రాష్ట్రాలు ఏ మేరకు పెరిగిన ఈ అదనపు భారాన్ని మోయగలవన్నది ప్రశ్నార్థకమే. పైగా అనుకున్న విధంగా ఈ ఉపాధిహామీ పథకం కింద నిధులు ఖర్చు కాకపోడానికి బాధ్యతను రాష్ట్రాల పైకి కేంద్రం నెట్టివేసి తప్పించుకోవచ్చు. పోనీ ఈ విధంగా 90:10 నిష్పత్తిని 60:40గా మార్చేటప్పుడు రాష్ట్రాలను ఆ నిర్ణయంలో భాగస్వాముల్ని చేసిందా అంటే కేంద్రం ఆపని చేయనేలేదు. కాని వైఫల్యానికి మాత్రం ఆ రాష్ట్రాల్నే బాధ్యులుగా చేయబోతోంది. "సహకార సమాఖ్య తత్వం" అంటే అర్థం ఇదేనేమో మరి! కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల వనరుల విషయంలో, వాటి బాధ్యతల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసేసుకుంటూ, కొన్ని రాష్ట్రాలపట్ల పక్షపాతాన్ని ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోంది. కేంద్రం పక్షపాతాన్ని చూపించేది బిజెపి-పాలిత రాష్ట్రాలకు అనుకూలంగానని వేరే చెప్పనక్కరలేదు. బిజెపి-యేతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల పని తీరు సక్రమంగా లేదంటూ వాటికి నిధుల కోత పెడుతోంది. వై.వి.రెడ్డి అధ్యక్షతన నడిచిన 14వ ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల వాటాను 2020 నాటికల్లా 32 నుండి 42 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం పన్నులు పెంచడానికి సిద్ధపడలేదు. ఒకవేళ పెంచితే అందులో రాష్ట్రాలకు వాటా పంచవలసి వుంటుంది. దానికి బదులు సెస్ లు, సర్‌చార్జిలు విధించడానికి పూనుకుంది. వాటిని రాష్ట్రాలతో పంచుకోవాలన్న నియమం లేదు. అందుకే రాష్ట్రాలకు ఎగనామం పెట్టడానికి ఈ ఎత్తుగడ పన్నింది. మొత్తం కలిపి చూస్తే ఇప్పుడు పన్నులు, సెస్‌లు, సర్‌చార్జిలు వసూలైన దానిలో రాష్ట్రాల వాటా 34 శాతానికి మించి లేదు. ఆ విధంగా ఆర్థిక వనరుల కేంద్రీకరణ పెరిగింది. ఇలా మోసపూరితంగా వ్యవహరించినా, కేంద్రం చేసే వ్యయం పెరుగుతోందా అంటే అదీ లేదు. అది స్థిరంగానే ఉంది తప్ప పెరగడం లేదు. ఈ సారి గ్రాంట్-ఇన్ ఎయిడ్‌గా రాష్ట్రాలకు ఇచ్చేది ఉపాధి హామీ పథకంలోని మార్పుల కారణంగా బడ్జెట్‌లో చూపించిన మేరకు పెరగకపోవచ్చు. అదే జరిగితే ఈ ఏడాదీ ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ఉండబోదు. ఆ విధంగా ఈ బడ్జెట్ మన దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న మూడు ప్రధాన సమస్యలకూ పరిష్కారం చూపగల శక్తిని ప్రదర్శించలేదు. మొత్తంగా చూస్తే కేంద్ర ప్రభుత్వ వ్యయం ఉపాధి కల్పనకు దోహదం చేసేదిగా లేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఖర్చు చేసే బదులు, భవనాలు నిర్మించడానికి ఖర్చు చేస్తే ఉపాధి పెరుగుదలకు అది ఎలా తోడ్పడుతుంది? ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఖర్చు చేస్తే అటువంటి ప్రత్యక్ష ఉపాధి కల్పన వలన ఆర్థిక వ్యవస్థలో బహుళ దొంతరల్లో వృద్ధి నమోదయ్యే వీలుంటుంది. కాని బడ్జెట్‌లో ప్రతిపాదనలు నిరుద్యోగాన్ని అరికట్టే దిశగా లేవు. పైగా పెంచే దిశగా ఉన్నాయి. ప్రైవేటు రంగానికి పన్ను రాయితీలు పెంచారు. ఇక పెట్టుబడులను ఆకర్షించే పేరుతో బహుళజాతి కంపెనీలకు సైతం రాయితీలు కల్పించారు. మరోపక్క ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన కోసం కాకుండా మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచారు. ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పనకు కేటాయించి వుంటే, ప్రజలకు నేరుగా బదలాయించి వుంటే దాని ప్రభావం వేరేగా ఉంటుంది. ప్రైవేటు రంగానికి ఎన్ని రాయితీలు ఇచ్చినా అక్కడి నుంచి పెట్టుబడులు పెరగవని, మార్కెట్‌లో డిమాండ్ పెరిగినప్పుడే ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతాయని ఈ ప్రభుత్వానికి తెలిసినట్టు లేదు. గత బడ్జెట్లలో కూడా ఇదే విధంగా పన్ను రాయితీలు ప్రైవేట్ రంగానికి కల్పించారు. 2019లో అయితే భారీగా రాయితీలు ఇచ్చారు. కాని పెట్టు బడులు మాత్రం మందకొడిగానే ఉంటూ వచ్చాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే మందగించింది. దానితోబాటు పెట్టుబడులు కూడా మందగించాయి. ఇటువంటి సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మన దేశంలోకి ప్రవహించేస్తాయని, అందుకే బహుళజాతి సంస్థలకు పన్నులు తగ్గించేస్తాం అని చెప్పడం బొత్తిగా అర్థం లేనిది. పైగా ఒకపక్క తన దేశం నుండి పెట్టుబడులు బైటకు పోకుండా నిరోధించడానికి ట్రంప్ సుంకాలను తెగ పెంచేస్తున్న సమయంలో ఈ వాదన ఏమాత్రమూ చెల్లేది కాదు. ఇక ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారబోతోంది. ఇప్పుడు తలా 5 కిలోల చొప్పున పేదలకు ఉచితంగా ప్రతి నెలా ఇస్తున్న ఆహార ధాన్యాన్ని 2027లో నిలిపివేయనున్నట్టు ప్రకటించారు. గ్రామీణ ప్రాంత పేదలకు ప్రస్తుతం ఈ ఉచిత పథకం ప్రాణాధారంగా ఉంది. దానిని గనుక నిలిపేస్తే అది వారిని మరింత లోతుగా కష్టాల్లోకి నెడుతుంది. రెండవది అమెరికాతో సహా వివిధ దేశాలతో చేసిన వాణిజ్య ఒప్పందాల విషయం. ముఖ్యంగా అమెరికాతో చేసిన ఒప్పందం ప్రకారం (వస్తున్న వార్తలను బట్టి) భారతీయ సరుకులమీద అమెరికా 18 శాతం సుంకం వేస్తుంది. కాని అమెరికా నుండి వచ్చే వస్తువుల మీద మన దేశం ఏ పన్నూ విధించదు. ఇటువంటి అసమాన వాణిజ్య ఒప్పందం మన భారతీయ రైతులకు ఎనలేని కష్టాలను కలిగించనుంది. ఇది ముఖ్యంగా పాడి రంగం మీద ప్రభావం చూపనుంది. కాని ఫాసిస్టు లక్షణం ఉన్న ఏ ప్రభుత్వమైనా ప్రజల సమస్యల పట్ల ఏమీ పట్టనట్టే వ్యవహరిస్తుంది తప్ప వాటి పరిష్కారం గురించి ఏమాత్రమూ ఆలోచించదు. 1930ల నాటి ఫాసిజానికి, నేటి ఫాసిజానికి తేడా ఏమిటో ఈ బడ్జెట్ తెలియజేస్తుంది. 1930లలో ఫాసిస్టు దేశాలలో బడ్జెట్లలో లోటు భారీగా పెంచి సైనిక వ్యయాన్ని బాగా పెంచారు. దాని వలన ఆ దేశాలలో స్థూల డిమాండ్ బాగా పెరిగింది. దానివలన ఆ దేశాలు మహా మాంద్యం నుండి బైట పడ్డాయి. ఆ సైనిక వ్యయంలో భాగంగా కేవలం యుద్ధ పరికరాలకు, వాహనాలకు, ఆయుధాలకు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున సైనికులను కూడా నియమించారు. అది నేరుగా ఉపాధి అవకాశాలను పెంచింది. కాని ప్రస్తుతం ఉన్న ఫాసిస్టు ప్రభుత్వాలు, మన బిజెపి ప్రభుత్వం వంటివి, ద్రవ్యలోటునూ పెంచడం లేదు, ప్రత్యక్ష ఉపాధి అవకాశాలనూ పెంచడం లేదు. ప్రజలకు నేరుగా ఆర్థిక తోడ్పాటునూ అందించడం లేదు. వాళ్ళు రాబోయే కాలంలో పెంచేది ఏమైనా ఉందీ అంటే అది ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రచారాన్ని మాత్రమే.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దాం

పల్లెవెలుగు ఫిబ్రవరి 10
బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్.
అనంతపురంను బాల్య వివాహ రహితంగా జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో ఐసీడీఎస్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 'బాల్య వివాహ విముక్త భారత్' కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే ఎదురయ్యే చట్టపరమైన శిక్షలపై ప్రజలకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ అరుణ కుమారి, జిల్లా బాలల పరిరక్షణాధికారి ఆర్.మంజునాథ, డీఆర్‌డీఏ పీడీ శైలజ,



బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే ఒఎసి శాంతమ్మ, డివియాక్ట్ ఉమా, నర్మదా ఆర్డీటీ ఆదినారాయణ, భానుజ పాల్గొన్నారు.

# డాక్టర్ ఝాన్సీరాణికి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసులు అందజేత

తాండూర్, ఫిబ్రవరి 10 పల్లెవెలుగు:
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఝాన్సీరాణికి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసులు అందజేత దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం అన్నారు. మంగళవారం



తాండూర్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యురాలు ఝాన్సీరాణి, ఎమ్మార్సీ కార్యాలయంలో సిబ్బందికి సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, వీబీజీ రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐసీ లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. అలాగే కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యోగ, కార్మిక సంఘాలు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటాలలో భాగ్యసాములై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# నేటికీ గిరిజనులకు చింతే

పల్లెవెలుగు ఫిబ్రవరి 10
గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులు దిగుబడి క్రమేణ తగ్గుతూ వస్తుంది. ఎక్కువ శాతం ఆదివాసీలు తరతరాల నుంచి అడవినే నమ్ముకుని పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా చింతపండు, జీడి, మామిడి పంటలపై ఎక్కువగా ఆశలు



పెట్టుకుంటారు. ఒకవైపు పండించిన పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, గిట్టుబాటు ధర కల్పించకపోవడం, దళారులు బెడద ఎక్కువగా ఉండడంతో పండిస్తున్న పంటలకు ప్రతిఫలం లేకుండా పోతుంది. దీనికి తోడు గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది చింతపండు దిగుబడి తగ్గుముఖం పట్టింది. ఆశించినంతగా పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆందోళన చెందుతున్నారు. గత మూడేళ్లుగా జీడి పంట దిగుబడి తగ్గడంతో ఈ ఏడాది చింతపండుపైనే ఎక్కువ శాతం ఆశలు పెట్టుకున్నారు. చింతపండు సేకరణ కోసం పిల్లాపాపలతో కొండలు, గుట్టలపై ఉన్న చింతచెట్ల వద్దకు వెళ్లి ఎంతో కష్టపడి చింత బొట్టలను ఏరి పెంకులు తీసి అమ్మకాల కోసం కిలోమీటర్లు కాలినడకన మండల కేంద్రానికి, వారపు సంతలకు, జిసిసి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారు. తీరా గిట్టుబాటు ధర లేక చివరకు లేక తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుంది. మరోవైపు జిసిసి నిబంధనలు గిరిపుత్రులకు ఆందోళన కలిగిస్తున్నాయి. జిసిసి కొనుగోలు కేంద్రాలకు గిరిజనులు చింతపండు అమ్మకానికి తీసుకొస్తే నాణ్యత, పొడిగా లేదని, తడిచిన చింతపండు తీసుకువచ్చారని జిసిసి సిబ్బంది నుంచి ప్రతి ఏటా వినిపిస్తున్న మాట.పదివేల క్వింటాళ్ల దిగుబడిజిల్లాలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియమ్మవలస, కొమరాడ, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని మండలాల్లో 70 వేలకు పైగా చింత చెట్లు విస్తారంగా ఉన్నాయి. ప్రతి ఏటా సుమారు పదివేలు క్వింటాళ్ల వరకు చింతపండు దిగుబడి వస్తోందని అంచనా. గిరిజనులు సేకరించిన చింతపండును గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తుంది. అనంతరం టెండర్లు పిలిచి వర్తకుల ద్వారా మైదాన ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. జిసిసికి జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ లేకపోవడంతో పంట నిల్వలను ఇతర ప్రాంతాల్లో భద్రపరచాల్సిన పరిస్థితి. గిరిజనులు సేకరిస్తున్న చింతపండుకు టెండర్లు పిలుస్తున్నప్పటికీ జిసిసి కొనుగోలు చేస్తున్నా ధర రావడం లేదు. దీంతో ఆ సంస్థ పూర్తిస్థాయిలో కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. నాణ్యత లేదని, తడిపిన చింత పండు తీసుకొస్తున్నారని రకరకాల కారణాలు చూపుతూ అంతంతమాత్రంగానే అధికారులు కొనుగోలు చేస్తున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. తప్పని దళారులు బెడదప్రతి ఏటా గిరిజనులు సేకరిస్తున్న చింతపండు నాణ్యత లేదని జిసిసి అధికారులు కొనుగోలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే పంటను అమ్ముకోవాల్సి వస్తోంది. గిరిజనుల నుంచి చింతపండు కొనుగోలు చేసిన వర్తకులు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచి మంచి ధర పలికినప్పుడు విక్రయిస్తున్నారు. ఎంతో కష్టపడి గిరిజనులు చింతపండు సేకరిస్తున్నా గిట్టుబాటు ధర లేకపోవడంతో గిరిజనుల తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి ఏటా ఏజెన్సీలో ఇదే తంగు కనిపిస్తుంది.గిట్టుబాటు ధర కల్పించాలిరోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే గిరిజనులు పండించే పంటలకు మాత్రం గిట్టుబాటు ధరలేని పరిస్థితి. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన జిసిసి వ్యాపార సంస్థగా మారిపోయింది. గ్రామాల్లో సబ్ డిపోలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం గిరిజనులు పండించే పంటలను ప్రోత్సహించకపోవడం విచారకరం. చింతపండు ధర కేజీ రూ. 60 ప్రకటించాలి. గిరిజనులు ప్రతి పంటను జిసిసి కొనుగోలు చేయాలి.మండంగి రమణ, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు.జిసిసి ధర రూ. 36 ఈ ఏడాది చింతపండు ధరను జిసిసి రూ.36 ప్రకటించింది. గిరిజనులు సేకరిస్తున్న పొడి చింత పండు మాత్రమే కొనుగోలు చేస్తాం. తడి చింత పండు కొనుగోలు చేసే ప్రసక్తే లేదు.దీంతో ఆ సంస్థ పూర్తిస్థాయిలో కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. జిసిసి కన్నా బయట మార్కెట్లో ఎక్కువ ధర ఉంటే గిరిజనులు అమ్ముకోవచ్చు.ఎస్. రాము మేనేజర్ జిసిసి గుమ్మలక్ష్మీపురం.

# 50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మాదాపూర్ ఎస్ఐ వినయ్

హైదరాబాద్ /మాదాపూర్ టౌన్ న్యూస్, ఫిబ్రవరి 10 పల్లె వెలుగు



మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైం నెంబర్ 2202/2025 కేసులో జారీ చేసిన నోటీసుల కాపీలు అందించడంలో, అలాగే భవిష్యత్తులో ఈ కేసులో ఫిర్యాదుదారుడిని అరెస్టు చేయకుండా సహాయం చేస్తానని చెప్పి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంద్ర వినయ్ లంచానికి పాల్పడ్డాడు. అధికారిక విధుల్లో సహకారం అందించేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.50,000 లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ, అదే మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుడి సమాచారం మేరకు ముందుగానే వల పన్నిన ఏసీబీ అధికారులు, లంచం లావాదేవీ జరుగుతున్న క్షణంలోనే ఎస్ఐ వినయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి లంచం మొత్తం స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ ప్రారంభించారు. ఈ ఘటనతో పోలీస్ శాఖలో కలకలం రేగింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను విస్మరించి, లంచాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ వినయ్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# హక్కులను కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు: దాస్యం వినయ్ భాస్కర్

-కార్మిక వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ ఆగ్రహం

-జాతీయ సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

-అన్ని సంఘాలు ఏకమై పోరాటానికి పిలుపు




హనుమకొండ, ఫిబ్రవరి 10


భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో ఉద్యోగ, కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను కాలరాసేందుకే రూపొందించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 11న వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాలుగు నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాల వల్ల కార్మికులు కనీస హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పనికి తగిన వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని చెప్పారు. మేనేజ్మెంట్లు హైర్ అండ్ ఫైర్ విధానంలో ఉద్యోగులను తొలగించే అవకాశాలు పెరుగుతున్నాయని, భవిష్యత్తులో ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కూడా దూరమయ్యే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును కూడా కార్మికులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. రైతు ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులందరూ ఉద్యమించాలన్నారు. జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాలుగు నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాల వల్ల కార్మికులు కనీస హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పనికి తగిన వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కూడా దూరమయ్యే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు కార్మిక సంఘాల నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక వర్గంపై కేంద్ర బిజెపి దాడిని తిప్పి కొట్టేందుకే

ఫిబ్రవరి 10,పల్లె వెలుగు

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న సమ్మె చేయాలని 11 జాతీయ కార్మిక సంఘాలు, 500 పైగా సంఘాలతో ఏర్పడిన సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. గతంలో 22 సమ్మెలు జరిగాయి. కార్మిక వర్గం 1992 నుంచి సరళీకరణ, ప్రైవేటీకరణ, హైర్ అండ్ ఫైర్, వేతనాలు, పెన్షన్ తదితర విధానాలపై పోరాడుతున్నాయి. ఈ పోరాటాలు కార్పొరేట్లకు కంటగింపుగా ఉన్నాయి. కార్పొరేట్ల ఒత్తిడితో కార్మిక వర్గానికి ప్రాథమిక హక్కులు లేకుండా చేసే 4 లేబర్ కోడ్స్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చింది. దీనితో సంఘం పెట్టుకొనే హక్కు, సమ్మె చేసే హక్కు, బేరసారాలాడే ప్రాథమిక హక్కులు లేకుండా పోతాయి. బ్రిటిష్ కాలంలో లాగే కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చడానికి సిద్ధపడింది. అందువల్ల ఫిబ్రవరి 12న చేయబోయే సమ్మెంగత సమ్మె లాంటిది కాదు. చావో రేవో తేల్చుకొనే సమ్మె ఇది. 4 లేబర్ కోడ్‌లు రద్దు అయితేనే కార్మిక వర్గం గౌరవంగా పనిచేయగలదు. సర్వ సంపదలు సృష్టించేది, ప్రజలకు విద్య, వైద్యం, తదితర సేవలన్నీ అందించేది కార్మికవర్గం. కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితే పాలక వర్గాన్ని, దేశాన్నీ స్థంభింపజేయగలదు. కార్మిక వర్గాన్ని తమ ఇష్టం వచ్చినట్లు శాసించగలమని కార్పొరేట్ల చేతిలో కీలుబొమ్మగా వున్న పాలకవర్గం అహంకారంతో వ్యవహరిస్తున్నది. మన్మోహన్ సింగ్ రెండేళ్ళలో ప్రైవేటీకరించా లనుకున్న భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమలను 32 ఏళ్లు అయినా ప్రైవేట్‌పరం చేయడం సాధ్యం కాలేదు. ఇన్సూరెన్స్, బ్యాకింగ్, పరిశ్రమల్లో సంస్కరణలు అమలు చేయడానికి ఆ రంగాల్లోని యూనియన్లు అడ్డు పడుతున్నాయి. దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి పది మంది బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికే కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. ప్రభుత్వ రంగంలోని భారీ పరిశ్రమలు, గనులు, సముద్ర తీరాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. భారతదేశం నేటికీ వ్యవసాయ దేశం. 60 శాతానికి పైగా ప్రజలు ఉపాధికి వ్యవసాయంపై ఆధారపడి అతి తక్కువ ఆదాయాలతో బతుకుతున్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర లేదు. పైగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి పథకం ద్వారా లభించిన హక్కుకు రక్షణ లేకుండా చేసింది. కొత్తగా తెచ్చిన వి.బి.జి.రాంజీ చట్టం ప్రకారం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం అసాధ్యం. క్రమంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థికాభివృద్ధికి పట్టుగొమ్మలు. ఈ సంస్థల వల్ల దేశ స్వావలంబన సాధ్యమైంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో సామాజిక న్యాయం సాధ్యమైంది. కానీ 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ను ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆతృత ప్రదర్శిస్తున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించలేదు. 2021 జనవరి 27న కేంద్ర ప్రభుత్వం నూరు శాతం వాటాలను అమ్ముతామని నోటిఫికేషన్ జారీ చేసింది. 10,000 మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగించింది. విశాఖ స్టీల్‌ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేటీకరించడానికి రంగం సిద్ధం చేస్తున్నది. కార్మికుల జీతాలు సగానికి పైగా కోత పెట్టింది. 4 లేబర్ కోడ్ల పేరుతో 1955 నుంచి అమలు చేస్తున్న వేతన విధానాన్ని రద్దు చేసింది. కార్మిక వర్గం యజమానికి సేవ చేయడమే తమ పవిత్ర కర్తవ్యమని, ప్రతిఫలం ఆశించకుండా పని చేయాలనే విధానాన్ని 'శ్రమశక్తి నీతి' పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కార్మికుల వేతనాలు పెంచాలంటుంటే వారి ఉద్యమాలను అణచివేస్తున్నది. స్కీమ్ కార్మికులను కార్మికులుగా గుర్తించడంలేదు. వారి జీతాలు గొర్రె తోక బెత్తెడులా ఉన్నాయి. కార్మికులు జీవితమంతా పని చేసినా తాత్కాలిక ఉద్యోగులుగానే వుంటారు. దీనినే లేబర్ కోడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లారుమెంట్ అంటారు. హైర్ అండ్ ఫైర్ ఉంటుంది. ఎందుకు ఉద్యోగం తొలగించారని అడగడానికి ఉండదు. కార్మికశాఖ ఉండదు. తనిఖీలుండవు. ట్రిబ్యునల్ పేరుతో లేబర్ కమిషనర్‌కు అపారమైన అధికారాలు వుంటాయి. యూనియన్లను నోటీసు లేకుండా రద్దు చేయవచ్చు. ఏడుగురు కార్మికులు కలిసి ట్రేడ్ యూనియన్ పెట్టుకొనే ప్రాథమిక హక్కు లేదు. సమ్మె హక్కు లేదు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్-19 రైట్ టు అసోసియేషన్‌కు పూర్తి విరుద్ధం. కార్మికులు సమ్మె చేస్తే జీతాల కోత, జైలు, జరిమానాలు వుంటాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మహత్తర పోరాటం చేయాలి. అందుకే ఇది సాధారణ సమ్మె కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై సవాల్ చేసే సమ్మె.

ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీ విధానం చివరి దశలో ఉంది. 'క్రోనీ క్యాపిటలిజం' అత్యధిక లాభాలార్జించే ఉత్సాహంతో ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం కయ్యానికి కాలు దువ్వుతున్నది. అత్యధిక దోపిడీకి వలస దేశాలను ఏర్పాటు





చేయడమే మార్గమని రంకెలేస్తున్నది. భారతదేశంలో కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చి జలగల్లా రక్తాన్ని పీల్చడానికే ట్రంప్ టారిఫ్‌లు వచ్చాయి. భారత దేశాన్ని బలహీనం చేసి సార్వభౌమత్వాన్ని దెబ్బ తీస్తున్నది. మన దేశం క్రూడ్ ఆయిల్ ఎక్కడ కొనాలో అమెరికాయే ఆదేశిస్తున్నది. వెనిజులాపై అమెరికా దురాక్రమణ తీవ్రమైన చర్య. ఇవన్నీ వలస వాదంలో భాగమే. సోషలిజం బలంగా ఉన్నంత కాలం సామ్రాజ్యవాదం కాలు కదపలేక పోయింది. సోషలిజం బలహీనపడడమే అమెరికా ఫాసిస్టు పోకడలకు మూలం. లేబర్ కోడ్స్ రద్దు కోసం, దీనితోపాటుగా సామ్రాజ్యవాదాన్ని ఓడించడం కోసం పోరాడటం కార్మికవర్గ కర్తవ్యం. నకిరేకల్ పట్టణంలో నాడు 9వ జాతీయ రహదారి నిర్మించక ముందు చందుపట్ల గ్రామంలోని సంత నిర్వహించేవారు. ఆ గ్రామంలో నాగుల బావి నుండి మర్రూరు గ్రామ బాట వరకు ఉన్న వీధికి ఇరువైపులా దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఎడ్ల బండ్లు, జనంతో కిక్కిరిసేది. ఇప్పటికీ ఏ వస్తువు కావాలన్నా చందుపట్లకు వచ్చేవారట. సందర్శించారు. స్వామి రామానంద తీర్థ, వినోబా బావే, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, నీలం సంజీవరెడ్డి, వెదిరే రామచంద్రారెడ్డి, గవ్వ భవన నిర్మాణ శంకుస్థాపనకు అప్పటి ముఖ్య మంత్రి బూర్గుల రామకృష్ణారావు విచ్చేశారు. పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కాకతీయుల కాలంనాటి రాసముద్రంలో పూడిక తీతకు రూ. 2.50 కోట్లు కేటాయించారు. ప్రాంతంగా ప్రకటించి ప్రతి సంవత్సరం కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇంతటి ప్రాముఖ్యత గల చందుపట్ల గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రుద్రమదేవి చరిత్ర తెలంగాణకు మణి మకుటంగా నిలుస్తుంది.

# అసూయపడదగిన సౌందర్యాత్మక అనుభూతి

ఫిబ్రవరి 10,పల్లె వెలుగు

ఆధునిక భారతీయ సామాజిక శాస్త్రం ఆంద్రే బెటీల్ (30 సెప్టెంబర్ 1934 3ఫిబ్రవరి 2026)తో ఆరంభమయింది. భారతీయ గ్రామీణ సమాజాన్ని మౌలిక దృక్పథంతో అధ్యయనం చేసి, భావితరాలకు ఒక విశాల విద్యాద్వారాన్ని తెరిచిన విద్వజ్ఞుడు బెటీల్. భారతదేశ సామాజిక నిర్మాణంలో కరడుగట్టిన సంప్రదాయ వ్యవస్థ నుంచి కులం, వర్గం, అధికారం ఆలంబనతో మరింత విభిన్నమైన, అసమానతల వ్యవస్థ ప్రభవించిన తీరుతెన్నులను 1965లో ప్రచురితమైన ఆయన పుస్తకం (కులం, వర్గం, అధికారం: తంజావూరు గ్రామంలో మారుతున్న వర్గీకరణ సంబంధాలు) ప్రతిభావంతంగా విశ్లేషించింది. ఇది, కేవలం మరొక గ్రామీణ సమాజ అధ్యయనం మాత్రమే కాదు, భారత రాజకీయాలను, సార్వత్రిక సామాజిక సిద్ధాంతంతో అనుసంధానించిన పరిశోధన అది. స్థానిక వాస్తవికతను సార్వత్రిక నియమబద్ధ ఆదర్శాలతో సమతుల్యం చేసిన మేధా కృషికి అదొక తార్కాణం. తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యంలోని ఒక గ్రామంలో ద్రావిడోద్యమ రాజకీయాలలో ప్రభవిస్తోన్న ధోరణులు, కుల పరమైన చైతన్యశీలత, ఆర్థిక, రాజకీయ సంఘటనల పర్యవసానాలు అన్నిటినీ బెటీల్ తన అధ్యయనంలో ఏకీకరించారు. వాటి పరిశీలనకు ఒక సమగ్ర భావనా చట్రాన్ని రూపొందించారు. మత, రాజకీయ, ఆర్థిక ఆధిపత్యాలు ఇంకెంత మాత్రం ఏకకేంద్రంగా లేని గ్రామీణ భారతంలో 'సంచిత అసమానతల నుండి చెదరగొట్టబడిన అసమానతలకు' పరివర్తనను అర్థం చేసుకోవడానికి ఆయన పరిశోధన గ్రంథం.. 'కులం, వర్గం, అధికారం' ఇప్పటికీ విశేషంగా తోడ్పడుతున్నది. గ్రామీణ సమాజ గతిశీలతను 'సంచిత అసమానతల నుండి చెదరగొట్టబడిన అసమానతలకు' అన్న భావన ప్రతిభావంతంగా సంగ్రహపరిచింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఒకే సమూహం అన్ని అధికారాలను కలిగి ఉన్న వ్యవస్థ విచ్ఛిన్నమై, వివిధ సమూహాలు వివిధ రకాల అధికారాలను కలిగి ఉన్న వ్యవస్థగా మారిన రీతిని అది వివరిస్తుంది. గ్రామీణ భారతదేశంలో ఇప్పటికీ అసమానతలు తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ వాటి స్వభావం మారిపోయింది. కులపరమైన నిచ్చెనమెట్ల వ్యవస్థలో ఒకే వ్యక్తులు అగ్రస్థానంలో ఉండడం, ఒకే వ్యక్తులు దిగువన ఉండే పరిస్థితి అనేది సమసిపోయినందున అసమానతలు చెల్లాచెదురైపోయాయని బెటీల్ పరిశోధన విశ్లేషించింది. భారతదేశంలోనే కాకుండా పాశ్చాత్య దేశాలలో కూడా ఒక ఉత్కృష్ట మేధావిగా బెటీల్ గౌరవాదరాలు పొందారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలో మేధాసంపన్నమైన ఉపన్యాసాలను వెలువరించారు. ఈ విశ్వమేధావి హృదయం, మేధ సదా భారతీయతతో స్పందిస్తూ ఉండేవి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో విశ్వవిద్యాలయాలు ఆయనను బోధన విధులు, పరిశోధనల నేతృత్వానికి ఆహ్వానించినప్పటికీ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డీఎస్ఈ)లో మాత్రమే బోధించేందుకు ఆయన ఇష్టపడ్డారు. తన అధ్యాపక జీవితమంతా ఆ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలోనే గడిపారు. సమున్నతమైన బాధ్యతలు నిర్వహించేందుకు అమెరికా, యూరోపియన్ దేశాలు ఆహ్వానించినప్పటికీ ఆయన భారత్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. ఇదే విషయాన్ని ఆయన్ను ఎంతోమంది అడుగుతుండేవారు. డీఎస్ఈకే ఎందుకు ప్రాధాన్యమిచ్చారని నేనూ ఒకసారి ప్రశ్నించాను. అక్కడ బోధించడం, పనిచేయడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు ఆయన. అంతకుమించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అసలు నా ప్రశ్న పరిశీలనకు అనర్హమైనదిగా కొట్టివేస్తున్నట్టు ఆయన మాట ధ్వనించింది. తాను జాతీయవాదిననే ఘనమైన మాటలను ఆయన తన సమాధానంలో ఉపయోగించలేదు. ఒక సరళసత్యాన్ని అంతే నిరాడంబరంగా చెప్పారు: 'ఇక్కడ నేను సంతృప్తి పొందుతున్నాను'. ఆ సమాధానంలోని భావం నాకు




అర్థమయింది. అవును, ఆ సంతృప్తి మేధాపరమైన సంతృప్తి. బెటీల్ వంటి సమున్నత విద్యావేత్తలు మాత్రమే అటువంటి సంతృప్తిని ఆకాంక్షిస్తారు. బెటీల్ తరచు 'టైమ్స్ ఆఫ్ ఇండియా'కు వ్యాసాలు రాస్తుండేవారు. ఈ విషయంలో ఆయనొక పథనిర్దేశకుడు. గూఢమైన సామాజికశాస్త్ర అధ్యయనాంశాలను ప్రజల ఆసక్తులు, ఆందోళనలతో మిళితం చేసి ఆయన రాసిన వ్యాసాలు పాఠకులను బాగా ప్రభావితం చేసేవి. ప్రజా చర్చల ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడేందుకు బెటీల్ విశేషంగా దోహదం చేశారు. ఆయన రచనాశైలి సమ్మోహనంగా ఉండేది. ప్రసంగ బాణీ సమ్ముగ్ధపరిచేది. ఆయన వ్యాసాలు చదవడానికి పాఠకులు, ప్రసంగాలు వినడానికి శ్రోతలు ఆరాటపడేవారు. ఆయన వాక్యాలు చాలా స్ఫుటంగా ఉండేవి, అర్థస్ఫోరకంగా ఉండేవి, రమ్యంగా ఉండేవి. అసూయపడదగిన సౌందర్యాత్మక అనుభూతినిచ్చే శైలి ఆయనది. ప్రజా వేదికలపై ఆయన వెలువరించే ఉపన్యాసాలు వినడానికి ఎంతో మంది వచ్చేవారు. మెరుగుపడేందుకు బెటీల్ విశేషంగా దోహదం చేశారు. ఆయన రచనాశైలి సమ్మోహనంగా ఉండేది. మంచి సామాజిక శాస్త్రవేత్త కావాలని ఆకాంక్షించే యువ పరిశోధకులకు బెటీల్ ఒక సర్వోత్కృష్టమైన నమూనా.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com